## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA


EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 242 | volume: 1, Issue:242 | బుధవారం 01 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : 3.00

PRINTED: HYDERABAD PUBLISHED, KARIMNAGAR CMD&EDITOR:BHUPATHI SANTHOSH


## కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు



**గుజరాత్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గుజరాత్‌లోని వావ్-థరాడ్‌లో రూ. 19,800 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ నేతలు రాజకీయ రాబందుల్లా తయారయ్యారని మండిపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన, భౌగోళిక రాజకీయ సవాళ్లు ఉన్నప్పటికీ భారత్ స్థిరంగా నిలిచిందని మోదీ పేర్కొన్నారు. విదేశాంగ విధానం, ప్రజల ఐక్యత వల్ల దేశం ఈ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొంటోందని చెప్పారు. ఇతర దేశాల్లో ఇంధన ధరలు 10 నుంచి 25 శాతం పెరిగినా, భారత్‌లో ప్రజలపై భారాన్ని తగ్గించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ వాస్తవాలను కాంగ్రెస్ గుర్తించకపోగా దేశంలో వదంతులు వ్యాపింపజేస్తోందని మోదీ ఆరోపించారు. దేశానికి ఐక్యత అవసరమైన సమయంలో కాంగ్రెస్ రాజకీయ లాభాల కోసం భయాందోళనలు సృష్టిస్తోందని విమర్శించారు. ప్రజలను క్యూలలో నిలబెట్టి లాభం పొందాలనే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. డీసా ఎయిర్‌బేస్ ప్రారంభంపై కూడా ప్రధాని స్పందించారు. అంతర్జాతీయ సరిహద్దుకు సమీపంలో ఉన్న ఈ ఎయిర్‌బేస్ దేశ భద్రతకు కీలకమని పేర్కొన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభమైన ఈ ప్రాజెక్టు, అప్పటి కేంద్ర ప్రభుత్వం కారణంగా ఆలస్యమైందని విమర్శించారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టును పూర్తి చేయడం దేశ రక్షణ సామర్థ్యాన్ని పెంచుతుందని మోదీ తెలిపారు. గతంలో ఫైళ్లను నిలిపివేసి ప్రాజెక్టును అడ్డుకున్నారని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో ప్రపంచ దేశాలు భారత్‌ను ప్రశంసిస్తుండగా, కాంగ్రెస్ మాత్రం దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేలా మాట్లాడుతోందని మోదీ ఆరోపించారు. దేశ ప్రయోజనాలకన్నా రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించాలంటే ప్రజల ఐక్యత అవసరమని ప్రధాని పిలుపునిచ్చారు. అభివృద్ధి, భద్రత, ఐక్యత లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు.

## నాలందా పట్టాభిషేక వేడుకలో భారత జ్ఞాన వారసత్వం ప్రతిధ్వనులు



**రాజగిరి:** బీహార్ రాష్ట్రంలోని రాజగిరిలో ఉన్న ప్రఖ్యాత నాలందా విశ్వవిద్యాలయంలో రెండో పట్టాభిషేక వేడుక ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పట్టాలు అందజేశారు. కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్ సహా పలువురు ప్రముఖులు పాల్గొని వేడుకను మరింత విశిష్టంగా నిలిపారు. ఈ సందర్భంగా 31 దేశాలకు చెందిన 600 మందికి పైగా విద్యార్థులు పట్టాలు అందుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి జైశంకర్ మాట్లాడుతూ, నాలందా విశ్వవిద్యాలయం భారతదేశపు ప్రాచీన జ్ఞాన సంపదకు ప్రతీక అని పేర్కొన్నారు. వేల సంవత్సరాల క్రితం ప్రపంచానికి విద్యా కేంద్రంగా వెలుగొందిన నాలందా, నేడు మళ్లీ అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులను ఆకర్షించడం దేశానికి గర్వకారణమని తెలిపారు. ప్రపంచంలోని వివిధ దేశాల విద్యార్థులు ఒకే వేదికపై చేరి విద్యను అభ్యసించడం భారత సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు పట్టాభిషేక వేడుకలో పాల్గొన్న విద్యార్థులు తమ విద్యా ప్రయాణం విజయవంతంగా పూర్తిచేసుకున్న ఆనందాన్ని వ్యక్తం చేశారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు ఒకే లక్ష్యంతో కలిసి విద్యను అభ్యసించడం ద్వారా అంతర్జాతీయ స్నేహబంధాలు మరింత బలపడుతున్నాయని వారు తెలిపారు. ఈ అనుభవం తమ భవిష్యత్‌కు దిశానిర్దేశంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నాలందా విశ్వవిద్యాలయం తిరిగి ప్రపంచ విద్యా పటంలో ప్రముఖ స్థానాన్ని సంపాదించేందుకు ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. భారతదేశపు గొప్ప విద్యా వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తూ, కొత్త తరానికి జ్ఞానంతో పాటు విలువలను అందించడంలో నాలందా మళ్లీ తన ప్రత్యేకతను చాటుకుంటోందని అభిప్రాయపడుతున్నారు.

## నారీశక్తి ప్రతీకలు సీఐఎస్ఎఫ్ మహిళా కమాండోలు



**న్యూఢిల్లీ:** దేశ భద్రతలో మహిళల పాత్ర మరింత బలపడుతున్న నేపథ్యంలో సీఐఎస్ఎఫ్ మహిళా కమాండోలు నారీశక్తికి ప్రతీకలుగా నిలుస్తున్నారు. కఠిన శిక్షణ, అప్రమత్తత, ధైర్యసాహసాలతో దేశానికి కీలక ఆస్తులను కాపాడుతూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు. సమయస్ఫూర్తి, ఖచ్చితత్వం, ధైర్యం వంటి లక్షణాలతో సీఐఎస్ఎఫ్ మహిళా కమాండోలు తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. విమానాశ్రయాలు, పరిశ్రమలు, కీలక సంస్థలు వంటి ప్రదేశాల్లో భద్రతా విధులు నిర్వహిస్తూ దేశానికి అండగా నిలుస్తున్నారు. మహిళలు ఏ రంగంలోనైనా పురుషులతో సమానంగా రాణించగలరనే విషయాన్ని ఈ కమాండోలు నిరూపిస్తున్నారు. సవాళ్లను ఎదుర్కొంటూ దేశ సేవలో అంకితభావంతో పనిచేస్తూ నారీశక్తికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. దేశ భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ విధులు నిర్వర్తిస్తున్న ఈ మహిళా కమాండోలు నిజమైన దేశభక్తులుగా గుర్తింపు పొందుతున్నారు. వారి సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. సీఐఎస్ఎఫ్ మహిళా కమాండోలు చూపుతున్న ధైర్యం, నిబద్ధత దేశానికి గర్వకారణమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. నారీశక్తి శక్తిని ప్రపంచానికి చాటి చెప్పే ఉదాహరణగా వారు నిలుస్తున్నారు.

## కూకట్‌పల్లిలో ఘోర విషాదం...




- ఇద్దరు పిల్లలను హతమార్చి తల్లి ఆత్మహత్య....
- వివాహేతర సంబంధం కారణంగా కుటుంబంలో కలహాలు...
- రెండు చిన్నారుల మృతి తల్లి బలవన్మరణం...
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు...

**హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. భర్త వివాహేతర సంబంధం పెట్టుకున్నాడన్న మనస్తాపంతో ఓ తల్లి తన ఇద్దరు పిల్లలను హతమార్చి, అనంతరం తాను కూడా ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన కైతలాపూర్ రాఘవేంద్ర కాలనీలో తీవ్ర కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, స్రవంతి (28) అనే మహిళ తన భర్తతో కలిసి నివాసం ఉంటోంది. వీరికి కార్తిక్ (12), కౌశిక్ (8) అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. కొంతకాలంగా భర్త వేరొక మహిళతో సంబంధం కొనసాగిస్తున్నాడన్న విషయం తెలిసి స్రవంతి తీవ్ర మానసిక వేదనకు గురైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన ఆమె దారుణ నిర్ణయం తీసుకుంది. ముందుగా తన ఇద్దరు కుమారులను హతమార్చి, అనంతరం తాను కూడా ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన వెలుగులోకి రావడంతో స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమికంగా కుటుంబ కలహాలు, భర్త వివాహేతర సంబంధమే ఈ ఘటనకు కారణమై ఉండొచ్చని భావిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. వివిధ కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. బాధిత కుటుంబ సభ్యులను విచారించి మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు. కన్నతల్లి చేతిలోనే పిల్లలు ప్రాణాలు కోల్పోవడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటన కుటుంబ విలువలు, మానసిక ఆరోగ్యంపై ఆలోచింపజేసేలా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ విమర్శలు



**కన్నూర్:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ ఒప్పందంతో దేశ భవిష్యత్తును ప్రధాని నరేంద్ర మోదీ తాకట్టు పెట్టారని ఆరోపించారు. ముఖ్యంగా ఈ ఒప్పందం రైతులపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. కేరళలోని కన్నూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ, బీజేపీ మరియు ఎల్డీఎఫ్ మధ్య చీకటి ఒప్పందం ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఈ రెండు పార్టీలతో పోరాడుతోందని తెలిపారు. సీపీఐ(ఎం) అసలు వామపక్ష పార్టీ కాదని, అది అతివాద రైట్‌వింగ్ పార్టీగా మారిందని విమర్శించారు. కేరళ ముఖ్యమంత్రిని కూడా రాహుల్ గాంధీ విమర్శించారు. ప్రధాని మోదీ కేరళ సీఎంను నియంత్రిస్తున్నారని ఆరోపించారు. మోదీపై కాంగ్రెస్ విమర్శలు చేస్తుంటే, కేరళ సీఎం మాత్రం ఎప్పుడూ స్పందించడంలేదని అన్నారు. అలాగే కేరళ సీఎంను కూడా మోదీ విమర్శించడంలేదని వ్యాఖ్యానించారు. ఇక శబరిమల ఆలయంలో జరిగిన బంగారు తాపడాల కుంభకోణంపై ప్రధాని ఎందుకు స్పందించలేదని రాహుల్ ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల్లో మత అంశాలను ప్రస్తావించే మోదీ, కేరళలో మాత్రం మౌనం వహిస్తున్నారని విమర్శించారు. బీజేపీ మరియు సీపీఐ మధ్య అవగాహన ఉన్నందువల్లే ఈ అంశంపై మోదీ మాట్లాడడం లేదని ఆరోపించారు. ఈ పరిస్థితిని పార్టీ లోపల కొందరు నేతలు వ్యతిరేకిస్తున్నారని, వారు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని తెలిపారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ ఆరోపణలు మరింత ముదురుతున్నాయి. ప్రధాన పార్టీల మధ్య విమర్శలు, ప్రతివిమర్శలతో ఎన్నికల వేడి రోజురోజుకీ పెరుగుతోంది.

## హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌కు ఆదాయంలో వృద్ధి



**న్యూఢిల్లీ:** భారత ప్రభుత్వ రంగ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయ వివరాలను వెల్లడించింది. మార్చి 31, 2026తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి రూ. 32,250 కోట్ల ఆదాయం (తాత్కాలిక, ఆడిట్ చేయని గణాంకాలు) నమోదైనట్లు తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంలో సంస్థ రూ. 30,981 కోట్ల ఆదాయం నమోదు చేసిన విషయం తెలిసిందే. దీనితో పోలిస్తే ఈ ఏడాది ఆదాయం గణనీయంగా పెరిగింది. రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో సంస్థ పనితీరు మెరుగుపడటంతో ఈ వృద్ధి సాధ్యమైనట్లు తెలుస్తోంది. దేశీయ రక్షణ తయారీ రంగంలో హెచ్ఏఎల్ కీలక పాత్ర పోషిస్తోంది. స్వదేశీ సాంకేతికతతో విమానాలు, హెలికాప్టర్లు తయారు చేయడంలో సంస్థ ముందంజలో ఉంది. ప్రభుత్వ 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం భారత రక్షణ అవసరాలను తీర్చడమే కాకుండా, అంతర్జాతీయ మార్కెట్లలో కూడా హెచ్ఏఎల్ తన స్థాయిని పెంచుకునే దిశగా అడుగులు వేస్తోంది. ఎగుమతులు, కొత్త ప్రాజెక్టులు సంస్థ ఆదాయాన్ని మరింత పెంచుతున్నాయి. ఈ వృద్ధి సంస్థ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులో మరింత విస్తరణ, సాంకేతిక అభివృద్ధి ద్వారా హెచ్ఏఎల్ మరింత పురోగతి సాధించే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. ఆడిట్ అనంతరం తుది గణాంకాలు వెల్లడించనున్నట్లు సంస్థ తెలిపింది. ప్రస్తుతం వెల్లడించిన ఆదాయం తాత్కాలికంగా ఉందని స్పష్టం చేసింది.

## ఆపత్కాలంలో ఆపన్న హస్తం సీఎం సహాయ నిధి...

**– డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి...**



**జహీరాబాద్, మార్చి 31 (మన వార్త):** అనారోగ్యం బారిన పడ్డ పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపత్కాలంలో ఆపన్న హస్తం లా ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి అన్నారు. సోమవారం గడి వీధికి చెందిన బాధిత రాజు కు మంజూరు అయిన 60 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి రిలీఫ్ ఫండ్ (సిఎంఆర్ఎఫ్) చెక్కును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని, అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ, రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. ఈ సహాయ నిధి చెక్కుల మంజూరు కై కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సెట్విన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి, డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి లకు లబ్ధిదారుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యూనుస్, మున్సిపల్ కౌన్సిలర్స్ జహంగీర్, రంగ అరుణ్, నిజాం, సీనియర్ నాయకులు, పట్లోళ్ళ శ్రీకాంత్ రెడ్డి, 14 వార్డు ఇంచార్జ్ జి రాజ్ కుమార్, అశ్విన్, అంజన్న గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ శ్రీనివాసరావు...

**–రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత ..**

**–ట్రాఫిక్ నిబంధనను ప్రతి ఒక్కరు పాటిస్తూ వాహనాలను నడపాలి . మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు...**



**చేగుంట మార్చి 31( మన వార్త ప్రతినిధి )** చేగుంట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన 'అర్రైవ్ అలైవ్' రోడ్డు భద్రతా మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా, చేగుంట పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం మూడవ విడత అవగాహన సదస్సు, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు హాజరై కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో 98% మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని, ముఖ్యంగా వాహనాలు నడిపేటప్పుడు సెల్ ఫోన్ వాడటం, మద్యం సేవించడం మరియు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్ల ప్రాణనష్టం సంభవిస్తోందని . గతంలో మాసాయిపేట వద్ద జరిగిన రైల్వే ట్రాక్ ప్రమాదాన్ని గుర్తు చేస్తూ, డ్రైవర్ల అజాగ్రత్త వల్ల అమాయక ప్రాణాలు బలి అవుతున్నాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడపాలని సూచించారు. ఈ క్రమంలో డ్రైవర్లకు దృష్టి లోపాలు ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట, ఐశ్వర్య ఐ కేర్ సహకారంతో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి అద్దాలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శ్రీనివాసరావు తో పాటు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, రామాయంపేట సీఐ వెంకటరాజా గౌడ్, ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు, డ్రైవర్లు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబాజీపేట లో పౌర హక్కుల దినోత్సవం...



**చిన్న శంకరం పేట మార్చి 31 (మన వార్త ప్రతినిధి)** కులమతాల అతీతంగా గ్రామస్తులంతా కలిసిమెలిసి ఉండాలని ఎస్సై నారాయణ గౌడ్ సూచించారు,చిన్న శంకరంపేట మండలం అంబాజీపేట గ్రామం లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్ఐ నారాయణ గౌడ్ మాట్లాడుతూ అంటరానితనం ఆమానుషమని గ్రామంలో రెండు గ్లాసుల విధానం ఉంచకూడదని, ప్రజలంతా సమానమేనని, ఎస్సీ ఎస్టీలను చిన్నచూపు చూడకూడదని, వారు తెలిపారు, గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉంటూ సోదర భావంతో మెలగాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ సబిత ఉపసర్పంచ్ రాజు, ఎస్సీ హాస్టల్ వెల్ఫేర్ అధికారి తులసిరాం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వినయ్, వార్డు సభ్యులు, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బెట్టింగుల జోలికి వెళ్తే కఠిన చర్యలు తప్పవు...



**చిన్న శంకరంపేట మార్చి 31 ( మన వార్త ప్రతినిధి)** బెట్టింగ్ మోజులో పడి యువత అప్పుల పాలై ఇబ్బందులు పడకూడదని ఐపిఎల్ క్రికెట్ సీజన్ ప్రారంభం కావడం జరిగిందని ఎవరు కూడా బెట్టింగుల జోలికి వెళ్లకూడదని చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్సై నారాయణ గౌడ్ ఐపీఎల్ క్రికెట్ సీజన్ ప్రారంభమైందని యువత ఎట్టి పరిస్థితుల్లో బెట్టింగ్ జోలికి వెళ్లకూడదని ఎవరైనా బెట్టింగులు పెట్టినట్లు తెలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బెట్టింగ్లు పెడితే కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. బెట్టింగ్ మోజులో పడి డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాలైతే చెడు వ్యసనాలకు బానిసలు కావడం జరుగుతుందని జల్సాలకు అలవాటు పడి దొంగతనాల లాంటివి చేసే ఆలోచన కలుగుతుందని యువత చెడు మార్గాన కాకుండా మంచి మార్గాలు నడుస్తూ బెట్టింగులకు దూరం ఉండాలని తెలిపారు ఎవరైనా క్రికెట్ మ్యాచ్ ను పెద్ద స్క్రీన్లు ఏర్పాటు చేసి ప్రేక్షకులు వీక్షించే విధంగా చూస్తే వారిపై మరియు వీక్షిస్తున్న వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఒలంపియాడ్‌లో సిద్ధార్థ విద్యార్థుల సత్తా..




**కరీంనగర్,మార్చి 31 (మన వార్త ప్రతినిధి):** నగరంలోని మంకమ్మతోటలోని సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ నిర్వహించిన మ్యాథమెటిక్స్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్‌లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచారు. 6వ తరగతి విద్యార్థి ఎస్. ధనుష్ 3వ స్థానం, 8వ తరగతి విద్యార్థి వి. ఆప్తి 4వ స్థానం, 9వ తరగతి విద్యార్థి జి.సాత్విక 5వ స్థానం సాధించి బంగారు పతకాలు,ప్రశంసా పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి విజేత విద్యార్థులను అభినందిస్తూ,మారుతున్న సమాజంలో ప్రతి విద్యార్థి ఇలాంటి పోటీపరీక్షలను తట్టుకుంటూ గొప్ప గొప్ప విజయాలను సాధించాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ స్వప్న శ్రీపాల్ రెడ్డి,ఉపాధ్యాయులు,ఇతర విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.

## గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చిదుగు గోవర్ధన్ గౌడ్ ను కలిసి విందును స్వీకరించిన నాయకులు



**ఎల్లారెడ్డిపేట మార్చి 31: (మన వార్తా ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చిదుగు గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో బొప్పాపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్ధోగం మూడు రోజులు ఘనంగా జరిగాయి. నేడు రేణుక ఎల్లమ్మకు తిరుగువారం (మారు నైవేద్యం) ఉన్నందున గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చిదుగు గోవర్ధన్ గౌడ్ తన స్వగృహంలో బంధుమిత్రులకు, నాయకులకు,విందును ఏర్పాటు చేశారు, ఈ యొక్క విందులో బంధుమిత్రులు, జిల్లా స్థాయి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు

## ప్రజ్ఞాపూర్ బస్టాండ్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి

**– ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్...**

**గజ్వేల్, మార్చ్ 31 మన వార్త ప్రతినిధి** ప్రజ్ఞాపూర్ బస్టాండ్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ప్రజ్ఞాపూర్ బస్టాండ్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్ గజ్వేల్, ప్రజ్ఞాపూర్, తూప్రాన్ బస్టాండ్‌ల ఆధునీకరణ, నిర్మాణాల కోసం నిధులను మంజూరు చేసిందని, అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆ నిధులను విడుదల చేయకుండా తాత్సారం చేస్తోందని ఆరోపించారు. పనులు అసంపూర్తిగా ఉండటం వల్ల ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా అవసరాలను గుర్తించి, వెంటనే నిధులు విడుదల చేసి యుద్ధప్రతిపాదికన బస్టాండ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్ కర్ పద్మాబాయి నర్సింగ్ రావు, స్థానిక కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## వీర్నపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ జనశక్తి దళ నాయకుడు వ్యవసాయ భూమిలో ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో జంగం అంజయ్య మృతి



**ఎల్లారెడ్డిపేట మార్చి 31: (మన వార్త ప్రతినిధి )** వీర్లపల్లి మండల కేంద్రానికి చెందిన జంగం అంజయ్య (54) నిన్నటి రోజున ప్రమాదవశాత్తు వ్యవసాయ పొలం వద్ద కరెంట్ షాక్ తో మరణించగ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, మరియు వీర్నపల్లి మండల సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, మాజీ జడ్పీ కో అప్షన్ చాంద్ పాషా, సర్పంచులు, అరుణ్, సామల్ల దేవరాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భగవంతం,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు

## రామప్ప ద్వీపం (ఐలాండ్ ) పనులలో నాసిరకం- కలెక్టర్ కు ఫిర్యాదు



**ములుగు జిల్లా 31 మన వార్త ప్రతినిధి** వినతిపత్రం అందచేసి,తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశుసంక్షేమశాఖ మంత్రివర్యులు-శ్రీమతి.ఐతీ,,దనసరి.అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు-పైడాకుల.అశోక్ సూచనలమేరకు,,ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్//దివాకర టి.ఎస్ ని కలిసి ఇటీవల ప్రపంచ గుర్తిలుపొందిన రామప్ప సరస్సు నందు ఎంతో ప్రతిష్టాత్మకంగా కొన్ని కోట్లతో చేపట్టిన ద్వీపపు(ఐలాండ్)పనులను కాంట్రాక్టర్లు చాలా నాసిరకంగా చేస్తున్నారు.అవినీతి జరుగుతున్నది అని పరిశీలనగావించి దానిపై కలెక్టర్ ని కలిసి కఠినచర్యలు తీసుకుని,ఎలాంటి అవినీతి జరుగకుండా,సక్రమంగా పనులను జరిగేవిధంగా చూడాలని వినతిపత్రం అందచేసిన తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్ డైరెక్టర్-బైరెడ్డి.భగవాన్ రెడ్డి వారితోపాటు వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్-బండి.శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు-దొంతరవేని.కుమారస్వామి,మాజీ MPP-బుర్ర.సమ్మయ్య,మాజీరాజూ చైర్మన్-మాడుగుల.రమేష్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## అట్టడుగు ప్రజలకు చేయుతనిస్తూ, శాంతియుతంగా జీవించాలి

**– ఎస్ఐ యం కాశీనాథ్ ...**



**జహీరాబాద్, మార్చి 31 (మన వార్త):** అట్టడుగు ప్రజలకు చేయుతనిస్తూ, ప్రజలంతా శాంతియుతంగా కలిసి మెలిసి జీవించాలని జహీరాబాద్ గ్రామీణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్ఐ) యం కాశీనాథ్ సూచించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని తుంకుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమంలో ఎస్ఐ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో మనుషులంతా సమానమే అని, మనిషికి, మనిషికి మధ్య ఉన్న అంటరానితనం ను నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మానవీయ విలువలను కాపాడుకుంటూ, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు అండగా ఉంటూ, దేశ పురోగతికి కృషి చేసిననాడే, ప్రపంచ పటంలో భారత దేశం వెలుగుతుందని హితవు పలికారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, కుల, మత, వర్గ విభేదాలను పక్కన పెట్టి, విద్యా ఉపాధి రంగాల వైపు చొరవ చూపాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ లకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రత్యేక విద్యా అవకాశాలను సద్వినియోగ పరచుకుని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఆర్ఐ, షెడ్యూల్డు కులాల సంక్షేమ అధికారులు, గ్రామ పాలకవర్గం, తదితరులు పాల్గొన్నారు.

## చేతికొచ్చిన పంట కళ్లముందే కూలింది..

**–ఒక్క రాత్రిలో రైతన్న ఆశలు చిద్రమ్..అకాల వర్షంతో భారీ నష్టం..**



**ఇల్లంతకుంట,మార్చి 31 (మన వార్త ప్రతినిధి);**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షం అన్నదాతల గుండెల్లో నింపుకున్న ఆశలను ఒక్కసారిగా కూల్చేసింది.అరుగాలం శ్రమించి పండించిన పంటలు కళ్లముందే నేలకొరిగిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిన్నటివరకు ఆకాశాన్ని ఆశగా చూస్తూ,కోత దశకు చేరిన మొక్కజొన్న పంటతో ఆనందంగా ఉన్న రైతుల పరిస్థితి ఒక్క రాత్రిలో మారిపోయింది.గాలివాన తీవ్రతకు పంటలు నేలకూలి బురదలో కలిసిపోయాయి.చేతికొచ్చిన పంట కళ్లముందే నష్టమవ్వడంతో రైతుల కన్నీళ్లు ఆగడం లేదు.ఇదే సమయంలో ఈదురు గాలుల ప్రభావంతో మండలంలోని మామిడి తోటలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి.చెట్ల నుంచి పండ్లు రాలిపోవడంతో రైతులకు భారీ నష్టం వాటిల్లింది.పెట్టిన పెట్టుబడులు తిరిగి రాకపోవడంతో రైతులు తీవ్ర నిరాశలో మునిగిపోయారు.పంట నష్టం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే గ్రామాలను సందర్శించి నష్టాన్ని అంచనా వేసి,రైతులకు తగిన పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.కష్టకాలంలో ప్రభుత్వం అండగా నిలబడి అన్నదాతలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాచర్ల గుండారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**ఎల్లారెడ్డిపేట మార్చి 31 :మన వార్తా ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులపంపిణి కార్యక్రమం రాచర్ల గుండారం గ్రామంలోని సర్పంచ్ ముడావత్ సరోజ, అధ్వర్యంలో ఇట్టి చెక్కులను పంపిణీ చేయడం జరిగినది లబ్ధి దారులు (మూడావత్ పద్మ 25000,)(పోలవేని భార్గవి,34000)రూపాయల చెక్కులని అందించటం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఉప సర్పంచ్ జెట్టి కిషన్ ,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు న్యాలపల్లి శ్రీనివాస్ చారి,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుడిది రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జెట్టి నారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మూడావత్ తిరుపతి, మల్లయ్య , లక్ష్మణ్,నర్సయ్య, బాలయ్య , మరియు ఇట్టి కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కేశపూర్ సర్పంచ్ తోట భద్రయ్య ఆధ్వర్యంలో నూతన సిసి రోడ్ల ప్రారంభం



**వెంకటాపూర్( రామప్ప) మార్చి 31 మన వార్తా ప్రతినిధి** తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశుసంక్షేమశాఖ మంత్రివర్యులు-.ఐతీ,,దనసరి.అనసూయ(సీతక్క)ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు-పైడాకుల.అశోక్ సూచనలమేరకు,,వెంకటాపూర్(రామప్ప)మండలంలోని కేశవాపూర్ గ్రామ సర్పంచ్-తోట.భద్రయ్య ఆధ్వర్యంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణాలు ప్రారంభంకాగా,ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచయతీరాజ్ డైరెక్టర్-బైరెడ్డి.భగవాన్ రెడ్డి హాజరై కొబ్బరికాయ కొట్టి ప్రారంభం చేశారు.ఆయనతోపాట కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు-శ్యాంసుందర్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్-బండి.శ్రీనివాస్,జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి-పచ్చిమట్ల.రాంబాబు,ఆత్మ డైరెక్టర్-ప్రభాకర్ రెడ్డి,నాయకులు-MD.కబీర్,భాస్కర్ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు,తదితర నాయకులు పాల్గొన్నారు.

## కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయ వార్షికోత్సవ సంబరాలు



**శంకరపట్నం:మార్చి31(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ గ్రంథాలయ శాఖ ఇన్చార్జ్ సంపత్ పాఠశాలలో గ్రంథాలయం యొక్క ఉపయోగాలు మరియు పుస్తకాల యొక్క విలువ తెలుపుతూ విద్యార్థులు పాఠశాలలో చదువుతోపాటు గ్రామంలో ఉన్న గ్రంథాలయమును కూడా ఉపయోగించుకోవాలని తెలియజేశారు.పాఠశాల గ్రంథాలయశాఖ ఇంచార్జ్ శంకర్ మాట్లాడుతూ,, విద్యార్థిని,విద్యార్థులు జీవితంలో మంచి స్థాయికి చేరుకోవడానికి జ్ఞానం చాలా అవసరం,ఆ జ్ఞానాన్ని పొందాలంటే గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని,వాటి ద్వారా ఉద్యోగాలు పొందిన మన ఉపాధ్యాయులే నిదర్శనంగా నిలుస్తున్నారన్నారు,కాబట్టి గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు.ప్రధానోపాధ్యాయులు సుభాష్ మాట్లాడుతూ,, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే పాఠ్యపుస్తకాలతో పాటుగా గ్రంథాలయంలో లభించే పోటీ పరీక్ష పుస్తకాలను కూడా చదివి జ్ఞానం సంపాదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ సాగర్ ను సన్మానించిన

### కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్

**గజ్వేల్ మార్చ్ 31మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఇటీవల



ఎన్నికైన కిరణ్ సాగర్ ను సోమవారం 20వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ అత్తిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఘన విజయం సాధించిన కిరణ్ సాగర్ సార్ కు అభినందనలు శుభాకాంక్షలు, న్యాయ వ్యవస్థలో క్రియాశీల పాత్ర పోషిస్తూ సామాన్యులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తూ అందరి అభిమానం పొందిన కిరణ్ సాగర్ గారు, గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికవ్వడం సంతోషంగా ఉంది, తన పదవీకాలంలో న్యాయమూర్తుల సమస్యల పరిష్కారానికి, బార్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తారని, ఆశిస్తూ, రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం, లాయర్ గా విధులు నిర్వహిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉంటూ, పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న కిరణ్ సాగర్ సార్ కు మరొక్కసారి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో 20 వ వార్డ్ పెద్దలు,యువకులు,వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మధిర ఆర్టీసీ డిపోలో మహాలక్ష్మి పథకం మహోత్సవ కార్యక్రమం

**-మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత...**

**మధిర మార్చి31( మన వార్త):**రెండున్నర సంవత్సరాల క్రితం 2023 డిసెంబర్ 9 శ్రీమతి సోనియా గాంధీ



జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్,రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సారధ్యంలో మహాలక్ష్మి పథకం ప్రారంభమైంది.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న అత్యంత చరిత్రాత్మక నిర్ణయాల్లో మహిళలకు ఉచిత బస్ ప్రయాణ ఒకటి.ఈ మహాలక్ష్మి పథకం పేద మధ్యతరగతి మహిళలకు మేలు చేసింది.ఆధార్ ఉంటే చాలు రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణించవచ్చు అనే భరోసాని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చింది ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళా ప్రయాణికులు రూ. 10వేల కోట్ల విలువైన రవాణా ఛార్జీలను ఆదా చేసుకున్నారు ఆర్టీసీకి ప్రభుత్వం సకాలంలో బకాయిలు చెల్లిస్తుండటంతో ఆర్టీసీకి ఆదాయం గణనీయంగా పెరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అప్పులు ఊబిలో ఉన్న ఆర్టీసీ లాభాల బాట పట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజా సంక్షేమం కోసమే... అన్నది అందరూ గుర్తించాలి.

## పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు..



**శంకరపట్నం:మార్చి31(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలం తాడికల్,చింతగుట్ట గ్రామాల సర్పంచ్ లు దుర్గపు సుజాత, కర్క చంద్రశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో 288 పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు వైద్యాధికారి మాధవరావు తెలిపారు.పాడి రైతులు తమ పశువులకు సమయానికి గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టడంతో పాటు పాల ఉత్పత్తిని తగ్గకుండా కాపాడుకోవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డైరీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి,సిబ్బంది సందీప్ కుమార్,అమీర్ ఖాన్,అజహర్,గోపాలమిత్రలు సంపత్,మొండయ్య,శ్రీనివాస్,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు భద్రత నియమలపై అవగాహన కలిగి ఉండాలి




**ఎల్లారెడ్డి పేట మార్చి 31 :(మన వార్తా ప్రతినిధి)**తల్లిదండ్రులలో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించడంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి:జిల్లా ఎస్పీ.జిల్లాలో విస్తృతంగా అరైవ్ అలైవ్-3 కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాలు.ప్రతి విద్యార్థి విద్యార్థిదశ నుంచే ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.అరైవ్ అలైవ్-3 కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పాఠశాలలను పోలీస్ అధికారులు సందర్శిస్తూ, విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నారని,ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుంచే వాహన చట్టాలు,ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు నియమలపై అవగాహన పెంపొందించుకోవడం వల్ల భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా నివారించవచ్చన్నారు.దీనిలో భాగంగా ప్రతి పోలీస్ అధికారి తమ పరిధిలోని విద్యాసంస్థలు సందర్శిస్తూ విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, హెల్మెట్ ,సీట్ బెల్ట్ వినియోగం, ర్యాష్ డ్రైవింగ్,త్రిబుల్ డ్రైవింగ్,రాంగ్ రూట్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, మైనర్ డ్రైవింగ్ మొదలగు అంశాలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులలో , కుటుంబ సభ్యులలో,సమాజంలో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.ప్రతి ఒక్కరూ రోడ్డుపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి ట్రాఫిక్ నియమాలను పాటించేలా విద్యార్థులు ప్రేరేపించాలని ఎస్పీ మహేష్ బి.గీతే అన్నారు.

## నేటి నుంచి ఏప్రిల్ 10 వరకు ఇంటింటికీ సిపిఐ కార్యక్రమం

**-సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు...**

**మధిర, మార్చి 31( మన వార్త):** భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా సమితి ఇంటింటి సిపిఐ కార్యక్రమాన్ని చేపట్టినట్టు



సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తెలిపారు.మండలంలోని ముష్టికుంట్లలో సిపిఐ ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ,ఏప్రిల్ ఒకటి నుంచి పది రోజుల పాటు మండలంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డుల సమస్యలను గుర్తించడం జరుగుతుందని అన్నారు.సమస్యల పరిష్కార దిశగా కార్యాచరణ రూపొందిచండం, పార్టీ సంస్థాగత నిర్మాణం, సభలు,సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లు,ఇళ్ల స్థలాలు, మహిళలకు రూ.2500, ఆటో కార్మికులకు చేయూతనివ్వాలని,జర్నలిస్టులకు,ఉద్యమకారులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఎల్1, ఎల్2, ఎల్3 లిస్టులో ఉన్న అర్హులకు బేస్మెంట్ కట్టారని, కొంత పనులు జరిగాయని ఎంపిక చేయకపోవడంతో నిరుపేదలు ఆవేదన గురువుతున్నారని, రెండవ లిస్టులో అటువంటి అవకాశం కల్పించాలన్నారు. గత ప్రభుత్వంలో ఆర్వోబి బ్రిడ్జి కింద ఉన్న చిరువ్యాపారుల బడ్డీలను తొలగించడంతో అనేకమంది ఎటువంటి ఆదాయం లేక కుటుంబాన్ని భారంగా వెల్లదిస్తున్నారన్నారు.అర్అండ్ బి పక్కన ఉన్న ప్రభుత్వ కార్యాలయాల వద్ద కాంప్లెక్సను నిర్మించి చిరువ్యాపారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలను చైతన్యవంతం చేసే దిశగా ఏప్రిల్ ఒకటిన గోవిందాపురం(ఎల్) గ్రామంలో ప్రారంభించి 10 వరకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ఆనందరావు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఏప్రిల్ 1 గోవిందాపురం (ఎల్) తోట రామాంజనేయులు, ఏనుగు గాంధీ లు ప్రారంభిస్తారని,అదే రోజు లక్ష్మీ పురం గ్రామంలో ఇంటింటికి సిపిఐ నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని సిపిఐ ఇంటింటి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్, శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, రైతు సంఘం మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న సన్నిధికి భక్తుల పాదయాత్ర..

**-అనంతారం నుంచి 14 మంది బయలుదేరు గురువారం జయంతికి కొండగట్టు చేరే సంకల్పం....**




**ఇల్లంతకుంట,మార్చి 31 (మన వార్త ప్రతినిధి);**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన 14 మంది అంజన్న భక్తులు మంగళవారం సాయంత్రం కొండగట్టు వెళ్లేందుకు పాదయాత్రగా బయలుదేరారు.గురువారం హనుమాన్ జయంతి నాటికి కొండగట్టుకు చేరుకుని స్వామివారిని దర్శించుకోవాలని భావిస్తున్నట్లు భక్తులు తెలిపారు.రెండు రోజుల పాటు నడుచుకుంటూ వెళ్లి సమయానికి అక్కడికి చేరుకుంటామని చెప్పారు.బయలుదేరే ముందు గ్రామంలో భక్తులకు ప్రత్యేక పూజలు చేసి,మంగళహారతులు ఇచ్చి కుటుంబ సభ్యులు,గ్రామస్తులు సంతోషంగా వీడ్కోలు పలికారు."జై హనుమాన్..జై శ్రీరామ్" నినాదాలతో గ్రామం మారుమోగింది.భక్తుల యాత్ర సాఫల్యం సాధించాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

## బెజగామ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం




**గజ్వేల్ మార్చ్ 31 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బెజగామ గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం నాడు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ నక్కీర్త గోపాల్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బాచుపల్లికి చెందిన మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్స్ వారు నిర్వహించారు. ఈ శిబిరంలో మమత హాస్పిటల్స్‌కు చెందిన నిపుణులైన వైద్య బృందం పాల్గొని గ్రామ ప్రజలకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రధానంగా సాధారణ అనారోగ్య సమస్యల తనిఖీ, శస్త్రచికిత్స అవసరమైన వారి కోసం ప్రాథమిక పరీక్షలు, కంటి సంబంధిత సమస్యల నిర్ధారణ, ఎముకలు, కీళ్ల నొప్పుల పరీక్షలు, గర్భిణి స్త్రీలకు, మహిళా సమస్యలపై వైద్య సలహాలు ఇవ్వడం జరిగింది. శిబిరానికి వచ్చిన రోగులకు ఉచితంగా బిపి, షుగర్, కంటి పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. అంతేకాకుండా, డాక్టర్ల సూచనల మేరకు రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ నక్కీర్త గోపాల్ మాట్లాడుతూ మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ వారు తమ గ్రామ ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, ఉచితంగా వైద్య సేవలు, మందులు అందజేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడిగా గసికంటి అరుణ్...




**వేములవాడ మార్చి 31 (మన వార్త )**బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడిగా రుద్రంగికి చెందిన గసికంటి అరుణ్ నియమితులయ్యారు. పార్టీ బలోపేతానికి, బహుజనుల హక్కుల కోసం ఆయన చేస్తున్న కృషిని గుర్తించి పార్టీ అధిష్టానం ఈ బాధ్యతలను అప్పగించింది. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలపై పోరాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అరుణ్ కీలక పాత్ర పోషిస్తారని పార్టీ నాయకత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రహీం శేఖర్, జిల్లా అధ్యక్షుడు కొమ్మాట అశోక్ మరియు బీఎస్పీ నాయకులకు ఈ సందర్భంగా అరుణ్ కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్, కాన్షీరామ్ ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమిస్తానని, జిల్లాలో పార్టీ విజయానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ నియామకం పట్ల పలువురు పార్టీ కార్యకర్తలు, దళిత సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## మూడు రోజుల పాటు భక్తిరసంలో మునిగిన కీసర గ్రామం

**పిండిదీపాలతో అమ్మవారికి విశేష ఆరాధన**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, కీసర మండలం మార్చి 31,(వన వార్త ప్రతినిధి)** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, కీసర మండలంలోని కీసరగుట్ట అడవి ప్రాంతంలో కొలువైన కరుమరియమ్మన్ ఆలయం, అలాగే కీసర గ్రామంలోని స్నేహ కాలనీలోని కరుమరియమ్మన్ ఆలయాల్లో వార్షిక మావువిలక్ తిరువిలా ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. మూడు రోజుల పాటు కొనసాగిన ఈ ఉత్సవాలతో మొత్తం ప్రాంతం పండుగ వాతావరణంలో కళకళలాడింది. ఈ ఉత్సవాలకు ఆర్ఎస్ఎస్ సాంగ్ ధర్మ ప్రచారక్షక్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి గోవింద్ ముఖ్య అతిథిగా పాల్గొని, హిందూ ధర్మ విశిష్టత, సంస్కృతి పరిరక్షణ అవసరంపై ప్రాసంగించారు. నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖ నాయకులు కూడా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారికి ఉత్సవ నిర్వాహకులు పూలమాలలు, సాలువాలతో ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం పూజారుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నారికేళ నైవేద్యాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అమ్మవారి కటాక్షంతో కీసర గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి ఇంట్లో శాంతి, సమృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు. ఉత్సవ నిర్వాహకులు మాట్లాడుతూ, తమిళనాడులో విస్తృతంగా జరుపుకునే మారియమ్మన్ మావువిలక్ తిరువిలా, తెలంగాణలో బోనాల పండుగల తరహాలోనే భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని తెలిపారు. మారియమ్మన్ అంటే గ్రామదేవత (పోచమ్మ), మావువిలక్ అంటే పిండితో తయారు చేసే దీపం, తిరువిలా అంటే ఉత్సవం అని వివరించారు. ప్రతి సంవత్సరం పాల్గుణం లేదా చైత్రమాసంలో ఈ వేడుకలు నిర్వహించబడతాయని తెలిపారు. ముఖ్యంగా మహిళలు తయారు చేసే పిండిదీపాలు ఈ ఉత్సవానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. భక్తులు ఈ దీపాలను అమ్మవారికి సమర్పిస్తూ తమ కోరికలను కోరుకుంటారు. అదేవిధంగా, చైత్రమాసంలో ఉండే ఎండల తీవ్రత నుంచి రక్షణ కలగాలని కోరుతూ కొంతమంది భక్తులు రాగి పిండితో తయారు చేసిన రాగిజావను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించడం ఈ ఉత్సవానికి ప్రత్యేకతగా నిలుస్తుంది. ఉత్సవ ముఖ్య నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ వేడుకలు ప్రతి సంవత్సరం మరింత భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు..



## చికెన్ వ్యాపారస్తుల కఠిన నిర్ణయం...




**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 31** పౌల్ట్రీ కంపెనీల విధానాలకు వ్యతిరేకంగా యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా సుమారు 3 వేలకు పైగా ఉన్న చికెన్ వ్యాపారులు ఆందోళనకు దిగుతున్నారు. తక్కువ మార్జిన్ కారణంగా నిరంతరం నష్టాలు ఎదుర్కొంటున్నామని పేర్కొంటూ , ఏప్రిల్ 1 నుంచి రాష్ట్ర , జిల్లా , మండల, గ్రామల వ్యాప్తంగా చికెన్ షాపులను మూసివేయాలని వ్యాపారులు నిర్ణయించారు. పౌల్ట్రీ కంపెనీలు ఇచ్చే మార్జిన్ సరిపోవడం లేదని వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చికెన్ ధరలు పెరుగుతున్నప్పటికీ మధ్యవర్తుల విధానాల వల్ల తాము ఆశించిన లాభాలు పొందడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో వ్యాపారం కొన సాగించడం కష్టంగా మారిందని , ఇప్పటికే అనేక మంది వ్యాపారులు నష్టాల్లోకి వెళ్లినట్లు తెలిపారు. తమ సమస్యలను పౌల్ట్రీ కంపెనీల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా సరైన స్పందన రాలేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే ఏప్రిల్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధికంగా చికెన్ షాపులను మూసివేస్తామని వ్యాపారులు హెచ్చరించారు. చికెన్ షాపుల బంద్ అమల్లోకి వస్తే వినియోగదారులకు కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని భావిస్తున్నారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని మధ్యవర్తిత్వం వహించాలని వ్యాపారులు కోరుతున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి...



**-గొడుగు నర్సయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి...**

**ఇల్లంతకుంట,మార్చి 31 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన ముదిరాజు సంఘం మాజీ మండల అధ్యక్షులు, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు గొడుగు నర్సయ్య అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మృతి చెందారు. ఈ సందర్భంగా మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ మంగళవారం మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతుడి తమ్ముడు గొడుగు తిరుపతిని ఓదార్చి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య,మాజీ ఉపసర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు ఎం.డి.సాదుల్,సింది తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణ విజయోత్సవాలు...

**-మహిళలు ఆదా చేసిన ప్రయాణ ఖర్చులు రూ.10,012 కోట్లు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 31** యాదాద్రి భువనగిరి జిల్లా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణం విజయోత్సవాలు పురస్కరించుకొని మహిళలు ఆదా చేసిన ప్రయాణ ఖర్చు రూ.10,012 కోట్లు దాటిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని భువనగిరి బస్ స్టాండ్ నందు మంగళవారం రోజు విజయోత్సవ సమావేశంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా స్తానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కరరావు,భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగెళ్ళపల్లి శ్రీవాణి , వైస్ చైర్మన్ పొతంశెట్టి మంజుల , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మహ్మద్ అవైస్ చిస్తీ , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి , భువనగిరి ఆర్.డి.ఓ.



కృష్ణారెడ్డిలు ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ "మహిళల స్వేచ్ఛా ప్రయాణం తెలంగాణకు గర్వం" అని తెలియజేస్తూ ఉచిత బస్సు ప్రయాణం పథకమును వినియోగించుకున్న విధంగా ప్రభుత్వ ఆసుపత్రి మరియు ప్రభుత్వ పాఠశాలలో అందించే ఉచిత సేవలను కూడా ఉపయోగించుకోవాలని మహిళలను ఉద్దేశించి కోరారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మాట్లాడుతూ మహిళా సాధికారత లక్ష్యంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రతి మండలం మహిళా సమాఖ్య కు ఒక బస్సు కొనుగోలు చేయుటకు సెర్ఫ్ నుండి అనుమతులు వచ్చాయి , అట్టి బస్సులను ఆర్టీసీ వారికి అద్దె ప్రాతి పదికన ఇవ్వగా నెలవారీ కిరాయి ప్రతి నెల రూ. 69500/- లు మండల మహిళా సమాఖ్య ఖాతా లో జమ చేయబడుతాయి , జిల్లా సమాఖ్య కార్యాలయం నిర్మాణం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో పూర్తీ కావచ్చింది , మహిళల కు యాదాద్రి భువనగిరి జిల్లా లో బ్యాంక్ ఋణాలు రూ. 611 కోట్లు లక్ష్యము కాగా రూ. 632కోట్లు లోన్ రూపేణా ఇప్పించగా 99 శాతము రుణాలు మహిళలు సకాలంలో చెల్లిస్తున్నారని తెలిపారు. ఆర్.డి.ఓ. మాట్లాడుతూ మహిళలు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వినియోగించుకునే విధానములో ప్రతి మహిళలు ప్రయాణము చేస్తే అయ్యే టికెట్ ఖర్చులను ఒక హుండీ లో జమ చేసి సంవత్సరము చివరలో వాటిని లెక్కించు కొని ఇతర అవసరాల నిమిత్తము పొదుపు చేయవలసినదిగా సూచించారు. ఈ సమావేశంలో ఇంచార్జీ మున్సిపల్ కమీషనర్ కొండల్ రావు , సి.ఎచ్ మురళీకృష్ణ డి.యం , ఆర్.టి.సి. యాదగిరిగుట్ట , మున్సిపల్ కౌన్సిలర్లు , జిల్లా సమాఖ్య అద్యక్షురాలు పల్లవి కార్యదర్శి , అలివేలు కోశాధికారి , కోట జంగారెడ్డి అడిషనల్ డి.ఆర్.డి.ఓ., అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 1 నుండి 3 నెలల రేషన్ బియ్యం పంపిణి...

**-కార్డుదారులు ఏప్రిల్ మాసంలోనే బియ్యం తీసుకోవాలి...**

**-గోదాం పెట్రోల్ బంకు రైస్ మిల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 31** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ , మే , జూన్ మూడు నెలల రేషన్ పంపిణీని ఏప్రిల్ 2026 లో అందజేస్తున్నట్లు కలెక్టరు (పౌరసరఫరాలు) వెంకా రెడ్డి తెలియజేశారు. కావున రేషన్ లబ్ధిదారులు రేషన్ షాపుల నుండి మూడు నెలల బియ్యం కోటాను ఏప్రిల్ 2026 మాసంలోనే పొందాలి. లబ్ధిదారులు అందుకు అనుగుణంగా సంచులు , రవాణా సౌకర్యం చూసు కోవలసినదిగా సూచించారు. జిల్లాలో ఉన్నటువంటి 2,50,789 రేషన్ కార్డులలోని 7,91,142 మంది యూనిట్లకుగాను 15,031.035 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించినట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ వలిగొండ మండలంలోని గన్ని గోదాము , బఫర్ గోదాము , పెట్రోల్ బంకు , వాసవి రైస్ మిల్ లను ఆకస్మిక తనిఖీ చేశారు.



## ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతం చేయాలి...

**-రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలి...**

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 31** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. మంగళ వారం రోజు మినీ మీటింగ్ హాల్ లో ఎస్ఐఆర్ ప్రక్రియ పై జిల్లా కలెక్టర్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో పాటు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా , ఖచ్చితంగా పూర్తిచేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలను వెంటనే సమర్పించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు మ్యాపింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు , రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. త్వరలో నిర్వహించబోవు ఎస్.ఐ.ఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ గూర్చి కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతి నిధులకు వివరించారు. ఇందులో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్లు , జిల్లాలోని వారి పరిధిలో గల బూత్ లలో ప్రతి ఇంటింటికి వస్తారని వారితో ఒక జత ఎన్యూ మరేటర్ ఫారం ని తీసుకువచ్చి ప్రతి ఓటరు వివరాలు అడిగి తెలుసుకుని వాటిని తగు సమాచారంతో నింపి , ఒక ప్రతిని వారి వెంట తీసుకొని మరొక ప్రతిని ఓటరుకు అందజేస్తారన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెట్ , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## బాధిత వృద్ధ దంపతులను పరామర్శించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు...



**చిన్న శంకరం పేట మార్చి 31( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం జంగారయి గ్రామంలో బాధిత వృద్ధ దంపతులను మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు పరామర్శించారు ఇటీవల జిల్లాలో సంచలనం సృష్టించిన దోపిడీ కేసును పోలీసులు కేవలం 48 గంటల్లోనే చేదించారు కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితున్ని వేగంగా గుర్తించి అరెస్టు చేసినట్లు తెలిపారు, బాధిత వృద్ధ దంపతులు సావిత్రి అంజయ్య లను పరామర్శించి ధైర్యం కల్పించారు, గ్రామంలో సంఘటన జరగడంతో గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు భయాందోళనలను తొలగిస్తూ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు, నిందితుడికి చట్టపరంగా కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు, బాదిత కుటుంబానికి న్యాయం జరుగుతుందని వారికి భరోసా కల్పించారు, కేసు చేదించడంలో కీలకపాత్ర పోషించిన పోలీసుల పనితీరుపై జంగారాయి గ్రామ ప్రజలు ప్రశంసలు కురిపించారు, ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ రామాయంపేట సిఐ వెంకటరాజా గౌడ్ చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ లను గ్రామ ప్రజలు అభినందించి శాలువాలతో సన్మానం చేశారు, కేసును చేదించేందుకు క్లూస్ అందించిన గ్రామస్తులను ఎస్పీ శ్రీనివాసరావు శాలువాలతో సన్మానించారు, గ్రామంలో ఆవుల సుధీర్ రెడ్డి ఇంట్లో ఉన్న సీసీ కెమెరా ఆధారంగా కొంత ఆధారం దొరకడంతో సీసీ కెమెరా ఏర్పాటు చేసుకున్న సుధీర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు, ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బండెల జ్యోతి ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామంలో ఇటువంటి ఘటన జరగడం ఇదే మొదటి సారి అని గతంలో ఉన్న సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో నేరస్తుల్ని పట్టుకునేందుకు ఇబ్బందులు కలిగాయని గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరస్తులను తొందరగా పట్టుకునే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు, నేరం జరిగిన రెండు రోజుల్లోనే కేసును చేదించిన పోలీసులు అభినందనీయులని, నిందితుడిని 48 గంటల్లోనే అరెస్టు చేసి బాధితులకు న్యాయం చేయడం పోలీసుల పనితీరు అభినందనీయమని ఆమె తెలిపారు, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాలు అవసరమని సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయని ప్రతి గ్రామంలో భద్రతా చర్యలను బలోపేతం చేయాలని చెప్పారు, అనుమానితుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు ప్రజల సహకారం ఉంటేనే నేరాల నియంత్రణ సాధ్యం అవుతుందని ప్రజలు పోలీసులు సమన్వయంతో పని చేస్తేనే నేరాలను సమర్ధవంతంగా అరికట్టవచ్చని తెలిపారు, కేసు చేదించేందుకు కృషి చేసిన పోలీస్ సిబ్బందిని గ్రామస్తుల తో పాటు ఎస్పి శ్రీనివాసరావు శాలువాలతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ సిఐలు వెంకటరాజా గౌడ్ సందీప్ రెడ్డి ఎస్సై నారాయణ గౌడ్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పేదలకు ఒక వరం లాంటిది...

**-దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి...**

**చేగుంట మార్చి 31( మన వార్త ప్రతినిధి)** కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదలకు ఒక వరం లాంటిదని, పేదింటి ఆడపడుచు వివాహం చేయాలంటే ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల సమస్యను దృష్టిలో పెట్టుకొని కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం తేవడం జరిగిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు, చేగుంట మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, చేగుంట నార్సింగి మాసాయిపేట మండలాలకు చెందిన 150 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి లు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పేదలకు ఒక వరం లాంటిదని పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకం తేవడం జరిగిందని వారు తెలిపారు ప్రస్తుత ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగించడం సంతోషకరమని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకువెళ్లాలని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో సర్పంచులు విధిగా పాల్గొని గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించి పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చూసుకోవాలని తెలిపారు, కరెంటు సరిపడా రాకపోవడంతో పంటలు ఎండిపోవడం జరుగుతుందని కరెంటు సమస్యను పరిష్కరించాలని రైతుల నుండి ఫోన్లు రావడం జరుగుతుందని త్వరలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యుత్ సమస్య లేకుండా పరిష్కరించేందుకు ప్రణాళిక ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు పాటు స్థానిక సర్పంచ్ స్రవంతి సతీష్, చేగుంట తహసిల్దార్ శివప్రసాద్, నార్సింగి తహశీల్దార్ గ్రేసీ బాయ్, మక్కరాజుపేట సర్పంచ్ రేఖ సురేష్ రెడ్డి, వడియారం సర్పంచ్ సాయికుమార్ గౌడ్, రాంపూర్ సర్పంచ్ సుదర్శన్, అనంతసాగర్ సర్పంచ్ శ్రీధర్ యాదవ్, పొలంపల్లి సర్పంచ్ రాజ్యలక్ష్మి స్వామి, మాజీ జెడ్పిటిసి మూదాం శ్రీనివాస్, తో పాటు వివిధ గ్రామాల సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



## మృగశిర నక్షత్రం సందర్భంగా పద్మావతి దేవికి నవకలశ పంచామృతాభిషేకం

**-అంగరంగ వైభవంగా స్వర్ణగిరిషుడి నిత్య కళ్యాణోత్సవం...**

**-వైభవంగా శ్రీవారి తిరువీధి ఉత్సవం...**



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 31** కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో సుప్రభాత సేవను నిర్వహించడం జరిగింది.అనంతరం భక్తులకు గోపృష్ట దర్శనం. 5:45 లకు బంగారు బావి నుండి సువర్ణ బింద తీర్థం. 6:00 లకు స్వామి వారికి పుష్పం మాదాలతో తోమాల సేవ. 7:00 లకు సహస్రనామార్చన. అనంతరం సుదర్శన నరసింహ హవనం. మంగళవారం రోజు మృగశిర నక్షత్రం పురస్కరించు కొని శ్రీ పద్మావతి అమ్మవారి కి నవ కలశ పంచామృత అభిషేకాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. 10:30 లకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యుల దివ్య కరములచే స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగు తున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకున్నట్ల ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాంపూర్ గ్రామ సర్పంచ్ నిర్మల శ్రీశైలం యాదవ్



**కల్వకుర్తి. మార్చి 31 మన వార్తా ప్రతినిధి**తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ సర్పంచ్ ఎలక్షన్ల సందర్భంగా సర్పంచ్ గా గెలిస్తే రాంపూర్ గ్రామంలో నిరుపేద ఆడ బిడ్డల పెళ్లిళ్లకు10000 వేలరూపాయలు ఇస్తానని చెప్పడం జరిగింది ఇచ్చిన మాట ప్రకారం రెండవ పథకం ఆడపడుచు పెళ్లికానుక10000పదివేలరూపాయలుఈరోజు రాంపూర్ గ్రామంలో బతికెగెలవమ్మా-కీ.శే.లక్ష్మయ్య దంపతుల పెద్దకూతురు అంజలి పెళ్లికి కానుకగా 10000 పదివేల రూపాయలు రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్ వివిఎస్ దంపతులు పెండ్లిలో పాల్గొని ఇవ్వడం జరిగింది.అదేవిధంగా గ్రామ ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు ముదిరాజ్ 50 కేజీల బియ్యం, మాజీ సర్పంచ్ దుర్గపురం మన్నెమ్మ-యాదయ్య 50 కేజీల బియ్యం, మాజీ ఎంపిటిసి కటికెల భీమమ్మ-యాదయ్య 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ యెన్నం మోహన్ రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్ సప్పిడి జానయ్య,వార్డుసభ్యులు:సునీత-కృష్ణయ్య,దొరిబాయి లాలమ్మ-జంగయ్య,కటికల మధు యాదవ్, కాకి రాము, మాజీ వార్డు సభ్యులు: మీసాల ఆంజనేయులు, బిఆర్ఎస్ నాయకులు షర్ఫుద్దీన్, సలీం,పాండు రెడ్డి, మొక్తాల నరసింహ,బాలయ్య, కాజమీయా,సామెల్, యాదయ్య,శేఖర్,బోదాస్ నరసింహ,శ్రీశైలం,మహేష్ యాదవ్, చిన్నయ్య,మహేష్,సప్పిడి మహేష్, శివ, తదితరులుపాల్గొన్నారు.

## ఎల్కతుర్తి గ్రామంలో దొంగతనం వెంటనే స్పందించిన పోలీసులు



**ఎల్కతుర్తి, మార్చి 31 మన వార్త ప్రతినిధి** ఎల్కతుర్తి గ్రామ శివారులోని ఓ ఇంటిలో దొంగతనం జరిగిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. ఘటన విషయం తెలియగానే ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ వెంటనే స్పందించి బాధితురాలి ఇంటికి నేరుగా చేరుకున్నారు.అక్కడే బాధితురాలి నుండి ఫిర్యాదు స్వీకరించి వెంటనే కేసు నమోదు చేశారు. అనంతరం క్లూస్ టీంను పిలిపించి సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. దొంగతనం జరిగిన పరిస్థితులపై సమగ్రంగా విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, కేసును త్వరితగతిన ఛేదించేందుకు ప్రత్యేక బృందాలను నియమించామని తెలిపారు. దొంగలను గుర్తించి పట్టుకునే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## రైతులకు ఉచితంగా కూరగాయల విత్తనాల పంపిణీ



**ముస్తాబాద్ మన వార్త మార్చి 31** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో సర్పంచ్ బైతి దుర్గమ్మ ఆధ్వర్యంలో ఉద్యానవన శాఖ ద్వారా 86 మంది రైతులకు కూరగాయల విత్తనాల పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవికాలంలో కూరగాయల కొరతను దృష్టిలో ఉంచుకొని రైతు సోదరులకు టమాట, బెండకాయ, పాలకూర, మిర్చి విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధ్యానమనశాఖ అధికారి గోవర్ధన్, వ్యవసాయ శాఖ అధికారి అనూష, **AEO** నరేష్, గ్రామ కార్యదర్శి సౌజన్య తో పాటు వార్డు సభ్యులు బద్ద రాములు, చిర్రం మహేష్, రూప, కొమ్మెట రాజు, అంతడుపుల మంజుల, కొమ్మెట రాజ లింగయ్య, కొండం విష్ణు, జంపెల్లి తిరుపతి, గోక దివ్య, మామిళ్ళ కనకవ్వ శ్రీనివాస్ పాల్గొన్నారు

## స్నేహబంధానికి ఆపన్నహస్తం ఆదర్శంగా నిలిచిన పూర్వ విద్యార్థులు



**కొడిమ్యాల:మార్చి 31 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల మండలం పూడూర్ పాఠశాల రోజుల్లో పంచుకున్న జ్ఞాపకాలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, కష్టాల్లో ఉన్న తోటి మిత్రులను ఆదుకోవడంలోనూ స్ఫూర్తిగా నిలుస్తాయని పూడూరు ప్రభుత్వ పాఠశాల 2001-2002 ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థులు నిరూపించారు. సామల లక్ష్మీనారాయణ మరియు స్నేహితుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ 'గెట్-టుగెదర్' కార్యక్రమంలో పాత మిత్రులంతా ఒకచోట చేరి చిన్ననాటి స్మృతులను నెమరవేసుకున్నారు.కేవలం విందు వినోదాలకే పరిమితం కాకుండా, తమ బ్యాచ్‌లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అండగా నిలవాలని ఈ సందర్భంగా వారు ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సభ్యులు స్వచ్ఛందంగా సేకరించిన నిధుల నుండి ఒకరికి రూ. 50,000, మరొకరికి రూ. 20,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. అలాగే అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న గికురి అంజయ్య కాచిరెడ్డిపల్లికు రూ. 25,000 అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వీరి స్ఫూర్తితో వీరబత్తిని గంగాసాగర్ (శివతేజ ఆన్లైన్ సెంటర్ పూడూర్)తన మిత్రుల సహకారంతో అదనంగా మరో రూ. 25,000 సహాయం అందించడం విశేషం. స్నేహం అంటే కలిసి తిరగడమే కాదు, కష్టంలో చేయూతనివ్వడం కూడా అని చాటిచెప్పిన ఈ యువతను గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు ప్రశంసహించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు : ఎస్సై రాహుల్ రెడ్డి



**ఎల్లారెడ్డిపేట మార్చి 31: (మన వార్తా ప్రతినిధి)**రాచర్ల గొల్లపల్లి గ్రామ శివారులోని భారత్ పెట్రోల్ బంకు వద్ద ఎస్సై రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎస్సై రాహుల్ రెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపేవారు మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తప్పవని మరియు హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాల సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుంటే వారిపై కఠిన చర్యలు తప్పవని ఫోర్ వీల్ డ్రైవింగ్ చేసేవారు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మరియు సీట్ బెల్ట్ ధరించి వాహనాల నడపాలని ద్విచక్ర వాహనదారులు త్రిబుల్ రైడ్ చేయకుండా ఓవర్ టెక్ చేయకుండా వేగాన్ని తగ్గించి సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని ప్రతి ఒక్కరికి సూచించారు అదేవిధంగా డ్రైవింగ్ చేసేవారు నియమ నిబంధనలు పాటించాలని టాక్సీ మరియు ట్రాలీ వెహికల్స్ నడిపే డ్రైవర్స్ కాకి చుక్కలు ధరించాలని సరైన లైసెన్స్ ఉండాలని లేదంటే వారిపై కేసు నమోదు చేస్తామని ఇలా అన్నారు

## మహిళల కోసం మైలురాయి మహాలక్ష్మి పథకం



**భద్రాచలం, మార్చి 31. ( మన వార్త ప్రతినిధి ).**తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతున్న సందర్భంగా భద్రాచలం డిపోలో ఘన అభినందన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం ద్వారా 290 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు నమోదై, మహిళలు రూ. 10,000 కోట్ల ప్రయాణ వ్యయాన్ని ఆదా చేసుకున్నారని గణాంకాలు తెలియజేస్తున్నాయి. భద్రాచలం డిపో మేనేజర్ పి. జంగయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, త్రిగుణ ఏపీఎం తదితరులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజానాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, "మహాలక్ష్మి పథకం మహిళల ఆర్థిక భారాన్ని తగ్గించి, స్వేచ్ఛాయుత ప్రయాణానికి ఆధారంగా నిలుస్తోంది. ఇది మహిళల సామాజిక, ఆర్థిక సాధికారతకు తోడ్పడుతోంది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో రోజూ ఆర్.టి.సి. బస్సులను వాడే మహిళా ప్రయాణికులు ఆశాలత, మణి, బత్తుల పద్మ, సంధ్య, శిరీషలను శాలువలతో సన్మానించారు. డిపో ఏ.ఏం.ఎఫ్. శ్రీనివాస్, సీఐ విజయశ్రీ, అల్లం నాగేశ్వరావు, వీర వెంకన్న, ప్రసాద్ తదితరులు, మహిళా ప్రయాణికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జ్యోతిబా పూలే సావిత్రి బాయి పూలే విగ్రహ నిర్మాణ పురోగతి పరిశీలించిన విప్...

**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 31** హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ఐమాక్స్ థియేటర్ ఎదురుగా ఉన్న లేక్ వ్యూ పార్క్ ప్రాంగణంలో ఈనెల 11వ తేదీన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్న మహాత్మా జ్యోతిబా పూలే , సావిత్రి బాయి పూలే విగ్రహ నిర్మాణ పనుల పురోగతిని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య మంగళవారం రోజు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ , కొండా సురేఖ లతో కలిసి పనుల నాణ్యత , వేగం మరియు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ ఆయిలయ్య మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే , సావిత్రి బాయి పూలే లాంటి మహనీయుల విగ్రహాలు సమాజానికి ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు, జెసిబి సీజ్: తహసిల్దార్



**నార్సింగి, మార్చ్ 31 ( మన వార్త ప్రతినిధి )** నార్సింగి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఇసుక బహిరంగ వేలంపాటను తహసీల్దార్ గ్రేసీబాయి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేలంపాటలో 8 మంది పాల్గొన్నారు. మొత్తం 25 ట్రిప్పుల ట్రాక్టర్ ఇసుకకు జరిగిన వేలం పాటలో చివరికి గుర్రాల సుధాకర్ 80,500 రూపాయలకు స్వాధీనం చేసుకున్నారు. నార్సింగి గ్రామ శివారులో అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను రెవెన్యూ అధికారులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు గుండు చెరువు వాగు నుండి తీసిన ఇసుక కుప్పలు నిల్వ ఉంచినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో మార్చి 30న రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్ సంఘటన స్థలానికి చేరుకుని పంచుల సమక్షంలో ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఇసుకను మంగళవారం వేలం వేస్తామని తహసీల్దార్ ప్రకటించారు. అయితే, మార్చి 31 అర్ధరాత్రి సమయంలో శాలిపేట కు చెందిన వ్యక్తి సీజ్ చేసిన ఇసుకను ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందింది. దీంతో వెంటనే స్థానిక ఎస్ఐ బీమరి సృజన పోలీసు సిబ్బంది, అధికారులు అక్కడికి చేరుకుని పరిశీలించగా దాదాపు 10 ట్రాక్టర్ల మేర ఇసుకను తస్కరించినట్లు గుర్తించి, అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక జే.సీ.బీ, మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను నార్సింగి తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణానికి తరలించారు. అనంతరం అట్టి వాహనాలను పోలీసుల ఆధీనంలో ఉంచారు, జీపీఓ నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బీమరి సృజన, తహసీల్దార్ గ్రేస్ బాయి తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టరీత్య కఠిన చర్యలు తప్పవని వారు తెలిపారు. అనంతరం తహసీల్దార్ గ్రేసీబాయి మాట్లాడుతూ అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని, అక్రమంగా ఇసుక తరలించిన అక్రమ ఇసుక వ్యాపారం చేసిన వాల్లా చట్టం ప్రకారం కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు, ఈనెల 30వ తేదీన సీజ్ చేసిన ఇసుక 31వ తేదీన వేలం వేయవలసి ఉండగా అందులో నుండి కొంత ఇసుకను అక్రమంగా తరలిస్తున్న సమాచారం రావడంతో సంగనా స్థలానికి చేరుకొని ఇసుకను తరలించేందుకు సిద్ధంగా ఉన్న జెసిబి ట్రాక్టర్లను సీ చేసి పోలీసుల ఆధీనంలో ఉంచినట్లు తెలిపారు. వేలంపాటలో ఇసుకను కొనుగోలు చేసిన వ్యక్తి ఇసుకను తరలించే సమయంలో ట్రాక్టర్ నంబర్‌ను తప్పనిసరిగా నమోదు చేసుకొని తీసుకెళ్లాలని సూచించారు. అలాగే ఉదయం నుండి సాయంత్రం 5 గంటల లోపు మాత్రమే ఇసుకను తరలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతుల మేలుకోసమే సహకార సంఘాలు



**శంకరపట్నం:మార్చి31(మనవార్త ప్రతినిధి)** రైతుల మేలు కోసమే సహకార సంఘాలు పనిచేస్తున్నాయని అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్ కుమార్ అన్నారు. శంకరపట్నం మండలం మెట్పల్లి సహకార సర్వసభ్య సమావేశం మంగళవారం రైతు వేదికలో జరిగింది. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ,, రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల ఇబ్బందులు తీరుస్తున్నామని పేర్కొన్నారు. సకాలంలో రైతులకు పంట రుణాలు అందించడంతోపాటు సహకార సంఘం గోదాముల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు,పంట రుణాలు అందించినట్లు తెలిపారు. రైతులు తీసుకున్న పంట రుణాలు సకాలంలో చెల్లించాలని సూచించారు. ఈ సమావేశంలో సహకార సంఘం సీఈవో సదయ్య, సర్పంచులు కొయ్యడ కుమార్ యాదవ్,తల్లపెల్లి మొగిలి,మాజీ జెడ్పిటిసి సంజీవరెడ్డి,మాజీ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కవ్వ పద్మ, తదితరులు పాల్గొన్నారు

## కులమతాలు లేని అఖండ భారత్ పునఃనిర్మాణం కొరకై పోరాడుదాం..



**మన వార్త ప్రతినిధి/గంభీరావుపేట మార్చి 31** గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం దోసల చంద్రం మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా రద్దు చేయడం కాదు, కుల వ్యవస్థను రద్దు చేయండి. లీ ఎస్సీల మత స్వేచ్ఛను హరించే 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధం మరియు వివక్షతకు ప్రతిరూపం. కుల వివక్షతను రూపుమాపడం చేతకానప్పుడు కుల వ్యవస్థను రద్దు చేయండి.ఓసి,బిసి క్రైస్తవులకు లేని నిబంధనలు ఎస్సీలకు మాత్రమే ఎందుకు ?సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15 మరియు 25 కు పూర్తి విరుద్ధం. హిందూ దేవాలయాలలోకి రావద్దు,ఇంకో మతంలోకి వెళ్ళద్దు అని దళితులకు ఆంక్షలు పెట్టడం దుర్మార్గం.ఏమి తినాలో, ఎలా ఉండాలో ,ఎక్కడికి వెళ్ళాలో, ఏ విశ్వాసాలు పాటించాలో మీరే నిర్ణయిస్తారా ?దళితులు గొర్రెలు అనుకుంటున్నారా ? ఇకపై చెల్లవు. గాంధీ మరియు గాంధీ అనుచరుల కుట్రల వల్ల దళిత క్రైస్తవులు హక్కులు కోల్పోయారు.గాంధీ కుట్రల వల్ల దళితులు కమ్యునల్ అవార్డును మరియు మత స్వేచ్ఛ హక్కులను కోల్పోయారు.రాజ్యాంగ సమయంలో క్రైస్తవులకు ప్రాతినిధ్యం వహించింది అగ్రకులాలే.అందువల్లనే దళిత క్రైస్తవుల హక్కులపై వాళ్ళు మాట్లాడ లేదు.అందుకే కుల వ్యవస్థను రద్దు చేయాలి.హిందూ దేవాలయాలు అందరివి అయినప్పుడు బ్రాహ్మణులు మాత్రమే పూజారులుగాఎందుకుఉండాలి.?హిందూ దేవాలయాలలో పూజలు బ్రాహ్మణులు మాత్రమే చేయాలని రాముడు, కృష్ణుడు, వేంకటేశ్వర స్వామి చెప్పారా ? అయోధ్య మొదలుకొని అన్ని దేవాలయాల్లో ఎస్సీ, ఎస్టీ,బీసీవర్గాలనుపూజారులుగానియమించాలి .రాముడికి , శ్రీ కృష్ణుడికి తోడుగా యుద్ధంలో నిలిచింది దళితులు, గిరిజనులు మరియు బీసీలే కానీ బ్రాహ్మణులు కాదు.అందువల్ల ఎస్సీ, ఎస్టీ , బీసీలె దేవాలయాల్లో పూజారులుగా ఉండాలి.1956 లో సిక్కు దళిత క్రైస్తవులకు , 1990 లో బౌద్ధ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించినట్లుగానే దేశ వ్యాప్తంగా దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా ఇవ్వాలి.దళిత క్రైస్తవులు అంబేద్కర్ , నెల్సన్ మండేలా, మార్టిన్ లూతర్ కింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని పోరాటం చేయాలి.ప్రార్థనలు మాత్రమే కాదు పోరాటం కూడా దళిత క్రైస్తవులు చేయాలి.దళిత క్రైస్తవులు పోరాటం చేస్తే జాతీయ మాలల ఐక్యవేదిక వారికి అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మద్దెల రాజనర్స్ మండల అధ్యక్షులు లక్కం బాబు నాయకులు శేరిపేల్లి భానుచందర్ తదితరులు పాల్గొన్నారు

## నిమ్జ్ పరిధి భూమి లోకి చొరబడిన వ్యక్తులపై కేసు నమోదు




**జహీరాబాద్, మార్చి 31 (మన వార్త):** నిమ్జ్ పరిధి భూమిలోకి చొరబడిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు హద్నూర్ ఎస్ఐ దోమ సుజిత్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం, మార్చి 31 మంగళ వారం ఉదయం 9 గంటలకు న్యాల్కల్ మండల గిర్ధవార్ విధులలో భాగంగా రుక్మాపూర్, ముంగి తాండ గ్రామ శివారులోని సర్వే నంబర్ 48/2, 48/12, 49, 148 పరిధిలో ఉన్న నిమ్జ్ కు సంబంధించిన భూమిని సందర్శించగా, అట్టి భూమి యొక్క సరిహద్దు రాళ్ళను విరగగొట్టి న దృశ్యాన్ని గమనించారు. నిందితుల వివరాలు తెలుసు కొనగా 1)చౌహన్ శంకర్ తండ్రి ధర్మ, రుక్మాపూర్ తండా, 2) రాజు తండ్రి రూప్సింగ్ రుక్మాపూర్ తండా, 3) పుండలిక్ తండ్రి నారాయణ రుక్మాపూర్ తండా, 4) బొజ్జ నాయక్ తండ్రి శంకర్ నాయక్ ముంగి తాండ, తెలుగు శ్రీకాంత్ తండ్రి శ్రీనివాస్ బర్దిపూర్ గ్రామము వారు అక్రమంగా నిమ్జ్ కు సంబంధించిన భూమి యొక్క సరిహద్దు రాళ్ళను విరగగొట్టి, అక్రమంగా ప్రవేశించినట్లు గుర్తించారు. నిమ్జ్ కు సంబంధించిన భూమి సెర్వే చేస్తున్నప్పుడు కూడా ఇబ్బందులు కల్పించినందుకు, మండల తహసిల్దార్ హద్నూర్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయం పై ఎస్సై దోమ సుజిత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అజీమ్ ప్రేమ్జీ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు వెబినార్



**మన వార్త ప్రతినిధి/గంభీరావుపేట మార్చి 31** ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల గంభీరావుపేటలో కెరీర్ గైడ్ అండ్ సెల్ కన్వీనర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి అధ్యక్షతన అజీమ్ ప్రేమ్జీ సంస్థ నుండి విద్యార్థులకు వెబినార్ ను నిర్వహించడం జరిగింది. ఈ వెబినార్ ను ఉద్దేశించి ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ చురుకైన విద్యార్థులకు ఇది చాలా చక్కటి అవకాశం అని, అజీమ్ ప్రేమ్ జీ ఇంటెన్షిప్లు లు పొందవచ్చని, ఉన్నత ఉద్యోగాలకు చక్కని అవకాశం అని తెలిపారు. ఈ వెబ్ నార్కు రిసోర్స్ పర్సన్స్ గా జూహి త్యాగీ అసిస్టెంట్ ప్రొఫెసర్,శశిధర్ అసిస్టెంట్ ప్రొఫెసర్, చంద్రకాంత్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లు అజీమ్ ప్రేమించిలో ప్రేమ్జీలో అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీ లో ఉన్నటువంటి వివిధ కోర్సుల గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు తమకు ఉన్నటువంటి సందేహాలను అజీమ్ ప్రేమ్జి యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ద్వారా నివృత్తి చేసుకున్నారు. మెరిట్ విద్యార్థులకు ఇంటెన్షిప్ కార్యక్రమం గురించి అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ లు క్షుణ్ణంగా వివరించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం ప్రభాకర్, డాక్టర్ వై ఆంజనేయులు, పాక ధర్మపురి, డాక్టర్ ఆదివిష్ణు, వాణి, డాక్టర్ కె వి బిక్షమయ్య, మనోహర్, సుచరణ్, తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు

## తిమ్మాపూర్ గ్రామంలో పంట మార్పిడి పై అవగాహన సదస్సు

**– రైతులతో శాస్త్రవేత్తల ముఖాముఖి**

**ఎల్కతుర్తి మార్చి 31 మనవార్త ప్రతినిధి** మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పంట మార్పిడి విధానంపై రైతులు మరియు శాస్త్రవేత్తల మధ్య ముఖాముఖి కార్యక్రమం నిర్వహించరు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ముప్పు మానస మహేందర్ పాల్గొనగా హన్మకొండ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్ సి.హెచ్. రాములు (మృత్తిక శాస్త్రవేత్త ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్) రైతులకు పంట మార్పిడి పై అవగాహన కల్పించారు.రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ప్రస్తుతం వరి పంట మాత్రమే గ్యారంటీగా లాభదాయకంగా ఉందని తెలిపారు. ఇతర పంటలు సాగు చేయడానికి ఎక్కువ కార్మికులు అవసరం అవుతారని మార్కెట్ అనిశ్చితి ఉండటంతో ఆర్థికంగా నష్టపోతున్నామని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వం వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం హార్వెస్టర్ సౌకర్యం అందుబాటులో ఉండటం వల్ల వరి సాగు సులభమైందని పేర్కొన్నారు.రైతులు ఇతర పంటల వైపు మొగ్గ చూపాలంటే ప్రభుత్వం విత్తనాలు పురుగు మందులపై సబ్సిడీ కనీస మద్దతు ధర మరియు మార్కెట్ సదుపాయాలు కల్పించాలని కోరారు.శాస్త్రవేత్త డాక్టర్ రాములు మాట్లాడుతూ పంట మార్పిడి వల్ల నేల సారవంతం పెరుగుతుందని నేలలో సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి పోషకాల లభ్యత మెరుగుపడుతుందని తెలిపారు. వరి తర్వాత ఆరుతడి పంటలు వేసినట్లయితే నేల బలం నిల్వ ఉండటంతో పాటు దిగుబడులు కూడా మెరుగవుతాయని వివరించారు.సర్పంచి ముప్పు మానస మహేందర్ మాట్లాడుతూ గ్రామంలో వరి పంట దిగుబడులు క్రమంగా తగ్గుతున్నాయని దీనిపై ప్రభుత్వం దృష్టి సారించి సేంద్రియ ఎరువులు మరియు ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరారు. అలాగే రైతులకు సరైన మార్కెట్ సదుపాయాలు కల్పించాలని సూచించారు.



## ఉప్పల్ కూరగాయల మార్కెట్ లో స్వచ్ఛమైన మంచినీరు

**– రూ.11 లక్షలతో ప్యూరీఫైడ్ వాటర్ ఫిల్టర్ ఏర్పాటు...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, మార్చి 31, మనవార్త.**గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఉప్పల్ కూరగాయల మార్కెట్ లో స్వచ్ఛమైన మంచినీరు సరఫరాకు వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేసినట్టుగా ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మార్కెట్ లోని చిరు వ్యాపారులకు, వినియోగదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఉప్పల్ కూరగాయల మార్కెట్ లో ఏర్పాటు చేసిన ప్యూరీఫైడ్ వాటర్ ఫిల్టర్ ను రజిత పరమేశ్వర్ రెడ్డి చిరు వ్యాపారులతో కలిసి ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప్పల్ మార్కెట్ కు వచ్చిన సమయంలో మంచినీటి సౌకర్యం కల్పించాలని ఇక్కడి చిరు వ్యాపారులు కోరారని రజిత పరమేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. ఈమేరకు రూ.11 లక్షల నిధులతో దీనిని ఏర్పాటు చేశామన్నారు. ఇదే కాకుండా దీని నిర్వహణను సైతం పొదుపు సంఘాల మహిళలకు అప్పగించామన్నారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి రామకృష్ణ,సల్ల ప్రభాకర్ రెడ్డి,తుమ్మల దేవి రెడ్డి, నోముల సురేష్ మేశెట్టి రాఘవేంద్ర గుప్తా,బుసం రఘునాథ్ రెడ్డి, సేటు, పూజారి, హనుమంతు, తుమ్మల రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్,రాజు,పి హనుమంత్ రెడ్డి, సీఎహ్ దేవేందర్, ఎస్ బాలరాజు, ఎస్ శ్రీనివాస్, జనగామ జయ లక్ష్మి గుండెల్లి అనిత తదితరులు పాల్గొన్నారు.



## యువతి అదృశ్యం పై కేసు నమోదు



**జహీరాబాద్, మార్చి 31 (మన వార్త):** యువతి అదృశ్యం పై కేసు నమోదు చేసినట్లు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం జహీరాబాద్ పట్టణ టీచర్స్ కాలనీ లో నివాసం ఉండే సంద్ర జైపాల్ (53) తండ్రి సంద్ర మోసెన్, తన రెండవ కూతురు అయిన యస్ జేసీ (24) ప్రవేట్ టీచర్ కనిపించడం లేదని జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. జేసీ ఈ నెల 28 ఉదయం 8 గంటలకు, రోజు మాదిరిగా స్కూల్ కు వెళ్లి, సాయంత్రం ఇంటికి రాకపోవడంతో, బంధువుల వద్ద, స్నేహితుల వద్ద, తెలిసిన వారి వద్ద వెతికినా ఆచూకీ తెలియలేదు. ఇట్టి విషయమై పిర్యాదు రాగ ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి..

**–డీ టీ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి...**

**జమ్మికుంట, మార్చి 31( మన వార్త ప్రతినిధి):**బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని డీ టీ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి అన్నారు. మంగళవారం జమ్మికుంట మండల కేంద్రములోని బాలుర ఉన్నత పాఠశాలలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జమ్మికుంట జోన్ జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలు శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విద్యా కమీషన్ సిఫార్సులపై సెమినార్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధక్షునిగా యెబుషి శ్రీనివాస్ వ్యవహరించగా ముఖ్య అతిథిగా డీ టీ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమిషన్ ఇచ్చిన సిఫార్సులలో కొన్ని విద్యారంగానికి మేలు కలిగించేవిగా ఉన్నప్పటికీ కొన్ని విద్యారంగానికి హాని కలిగించేవిగా ఉన్నాయని, మరి కొన్ని స్పష్టమైన సూచనలను ఇవ్వలేదని అన్నారు. రాబోయే నియామకాల్లో టిచర్లను కేవలం ఐదు సంవత్సరాల కాల పరిమితికి నియమాకం చేసుకొని తర్వాత పనితీరును బట్టి కొనసాగించడం వల్ల ఉద్యోగ భద్రత లేక స్వేచ్ఛాయుత వాతావరణంలో భోదించలేరని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాలకు పూర్తి నిధులు కేటాయించక పోతే విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారయి ప్రయివేటు విద్యకు ప్రోత్సాహంగా మారుతుందని అన్నారు. అలాగే పదోన్నతులు ఇవ్వవద్దని సిఫారసు చేయడము అన్యాయమని అన్నారు. బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు.అనంతరం నరహరి మాట్లాడుతూ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు పెన్షనర్ల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చక్రధర్, జమ్మికుంట అధ్యక్షులు వేణుమాధవ్, ప్రధాన కార్యదర్శి సంపత్ ఇల్లందకుంట మండల అధ్యక్షులు ఎస్.సంపత్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ వేణు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్. సదానందం హుజురాబాద్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుపతి రెడ్డి, వెంకటస్వామి, హరీష్ , వేణుగోపాల్, రాజిరెడ్డి, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, లహరి ,కోమల, లావణ్య తదితరులు పాల్గొన్నారు.




## విశ్రాంత ఉద్యోగులకు ఘన సన్మానం..



**జమ్మికుంట, మార్చి 31( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపల్ పరిధిలో పరిశుద్ధ కార్మికులుగా పనిచేసిన నలుగురు పారిశుధ్య కార్మికులకు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన వారిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆయురారోగ్యాలను ఎల్లప్పుడూ కాపాడే వ్యక్తులలో పాశుద్ధ్య కార్మికులు ఒకరని, వారు ఎల్లప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ముందుంటారన్నారు. ఉద్యోగి పదవి విరమణ పొందుతున్నాడు అంటే వారు సలహాలు ఇచ్చే స్థాయికి ఉన్నారని అర్థం అని చెప్పారు.అలాంటి వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వారికి ఎటువంటి సమస్యలు ఉన్న కులం కుశంగా తమ వద్దకు రావచ్చని వారి సలహాలు మాకు ఎంతగానో అవసరమని అన్నారు. కార్మికులకు సి పీ ఎస్ వంటి సమస్యలు ఇప్పటివరకు పూర్తి చేశానని తాను ఉన్నంతవరకు ఎటువంటి సమస్యలు ఉన్న తమ వద్దకు రావచ్చు అని, ఇప్పుడున్న పాలకవర్గంకు తమ సలహాలు సూచనలు అవసరమని అన్నారు. అనంతరం నలుగురు పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ముంతాజ్ అలీ, మేనేజర్ రాజిరెడ్డి, వికాస్ ఎ ఈ , సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, మున్సిపల్ కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, పొనగంటి రాము, మాచర్ల రాజు, కొలుగురి సురేష్, తూర్పాటి చందన శంకర్, పొనగంటి విష్ణు, మైస శిరీష రవి, మంద రాజేష్, దిడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్ష పాటిస్తే కఠిన చర్యలు తప్పవు...

**-డివిఎంసి సభ్యులు బర్రె సుదర్శన్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 31** గ్రామాలలో కులం పేరుతో దూషించడం , వివక్ష చూపడం చట్టం దృష్టిలో నేరమని , వారిపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామని భువనగిరి డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్ , డివిఎంసి సభ్యులు బర్రె సుదర్శన్ లు అన్నారు. మంగళవారం రోజు భువనగిరి మండలం వీర వెల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో జరిగిన పౌర హక్కుల దినోత్సవం లో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో కొందరు కులాల పేరుతో వివక్ష చూపెడుతూ మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారన్నారు.





భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 14 ప్రకారం కులం పేరుతో దూషించినా , కులం పేరుతో వివక్ష చూపిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేస్తారని , జైలుశిక్ష , జరిమానా కూడా విధిస్తారని వారు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని శివాలయం , రామాలయం వద్ద దళితులు వివక్ష ఎదుర్కొంటున్నారని తెలిసిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్థులు గ్రామంలో జనావాసాల మధ్య ఉన్న సెల్ టవర్ తొలగించాలని కోరారు. భువనగిరి రూరల్ ఎస్సై-2 శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చట్టం దృష్టిలో అందరూ సమానమే అని అన్నారు. ఈ పౌర హక్కుల దినోత్సవం లో బాలల హక్కుల సంఘం నాయకులు కొడారి వెంకటేష్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ బలరాం , హెచ్ డబ్ల్యూ ఓ నాగసైదులు , ఎంపిహెచ్ఓ కవిత , మాజీ ఎంపిటిసి కంచి మల్లయ్య , జీపీఓ అనిల్ కుమార్ , ఏఎస్సై సుధాకర్ పంచాయతీ కార్యదర్శి , అంగన్వాడీ టీచర్లు , గ్రామ వార్డు సభ్యులు , రేపాక లక్ష్మయ్య , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన బస్ సర్వీసులకు ఆమోదం తెలపండి..

**-మంత్రి పొన్నంను కలిసిన వొడితల ప్రణవ్..**

**జమ్మికుంట, మార్చి 13( మన వార్త ప్రతినిధి):** హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు నూతన బస్ సర్వీసులకు ఆమోదం తెలపాలని రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రిని హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు.ఈ మేరకు హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో హుజురాబాద్ కాంగ్రెస్ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.దాంతో పాటు హుజూరాబాద్ డిపో పరిధిలో బస్ స్టేషన్లలో మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించాలని కోరగా,సానుకూలంగా స్పందించిన మంత్రి ఈ అంశాన్ని పరిశీలించి వీలైనంత త్వరలో సర్వీసులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.కాగా ఇప్పటికే బేతిగల్ నుండి కరీంనగర్,మర్రిపల్లిగూడెం నుండి హైదరాబాద్,జమ్మికుంట నుండి హైదరాబాద్ డైరెక్ట్ సర్వీసులు ప్రారంభం కాగా ఇంకొన్ని ప్రాంతాలకు కూడా నూతన సర్వీసులు ప్రారంభం అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట రాజేంద్ర ప్రసాద్,గూడూరి స్వామి రెడ్డి,నేరెళ్ళ మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# గూడూరి శ్రీనివాస్ రెడ్డికి ఉగాది మహానంది పురస్కారం





**జమ్మికుంట, మర్చి 31(మనవార్త )** జమ్మికుంట మండలం పెద్దంపల్లి గ్రామానికి చెందిన గూడూరి శ్రీనివాస్ రెడ్డికి ఉగాది మహానంది జాతీయ పురస్కారం లభించింది. ప్రజాసేవ రంగంలో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఈ అవార్డును ప్రదానం చేసింది.ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఫిలిం భవన్‌లో జరిగిన ఉగాది మహానంది పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో గూడూరి శ్రీనివాస్ రెడ్డి కి ఈ అవార్డును అందజేశారు. బతుకమ్మ తల్లి గ్రంథకర్త, గిన్నిస్ వరల్డ్ రికార్డు గ్రహీత డా. రంగాల శాంతి కృష్ణ ఆచార్య, సినీ హాస్యనటుడు ఆర్.ఎస్. నంద, సహజనటి రాధిక, బూట్ల రాజమల్లయ్య, కాసుల కిరణ్ కుమార్, సంస్థ జాతీయ అధ్యక్షుడు పోలోజ్ రాజ్ కుమార్ చేతుల మీదుగా గూడూరి శ్రీనివాస్ రెడ్డికి పురస్కారం అందించారు.పెద్దంపల్లి గ్రామపంచాయతీ కో-చైర్మన్ కమిటీ సభ్యుడు కాసుల కిరణ్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు కందారపు రాజేష్ చారి, రాంపెల్లి జయప్రకాశ్, శ్రీరామోజు మహేంద్ర చారి, సర్పంచ్ ఏగీత పద్మ కుమార్, కార్యదర్శి ప్రదీప్ కుమార్, జమ్మికుంట మాజీ ఎంపీపీ దొడ్డే మమత ప్రసాద్, వార్డు సభ్యులు మారే పెల్లి రాజేష్, కొత్త గణపతి రెడ్డి, అఖిల, మోహన్ రెడ్డి, దొడ్డె రాజేంద్రప్రసాద్, పొద్దుటూరి మోహన్ రెడ్డి, వీరెల్లి శ్రీమాన్, పైండ్ల మోహన్ రెడ్డి, రాజు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బొప్పాయి ఆకుల్లో ఆరోగ్య రహస్యాలు



**డెస్క్,** బొప్పాయి పండు అనేక పోషకాలకు మూలం అని తెలిసిందే. అయితే దాని ఆకులు కూడా అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉన్నాయని ఆయుర్వేద నిపుణులు వెల్లడిస్తున్నారు. ఈ కారణంగానే బొప్పాయి ఆకులను ఆయుర్వేద ఔషధాల తయారీలో విస్తృతంగా వినియోగిస్తున్నారు. బొప్పాయి ఆకుల రసాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా శరీరంలో రోగనిరోధక శక్తి గణనీయంగా పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బొప్పాయి ఆకుల రసంలో విటమిన్ ఏ, ఈ, సి, కె, బి సమూహాలు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి శరీర ఆరోగ్యానికి అత్యవసరం. బొప్పాయి ఆకుల్లో ఫెనోలిక్ సమ్మేళనాలు, పపాయిన్, ఆల్కలాయిడ్స్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేసి శరీరాన్ని రక్షిస్తాయి. జీర్ణ సమస్యలు, గ్యాస్, అల్సర్ వంటి సమస్యలను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. మహిళల్లో రుతుక్రమ సమస్యలను సరిచేయడంలో, హార్మోన్ల సమతుల్యతను కాపాడడంలో కూడా బొప్పాయి ఆకుల రసం ఉపయోగపడుతుంది. అయితే, ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నపుడు వైద్య నిపుణులను సంప్రదించడం తప్పనిసరి.

# భట్టి' పద్దులో మౌలిక 'మార్పు' ఏది?



– లింగబత్తిని కృష్ణ,
జర్నలిస్ట్,సెల్:9701923260.


**మన వార్త** :'మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి' అనే నినాదంతో పదేండ్ల విధ్వంసకర పాలన నుంచి తెలంగాణకు విముక్తి 'హస్తం పార్టీ'తో సాధ్యమని నాడు కాంగ్రెస్ లీడర్లు బలమైన ప్రచారం చేశారు. జనం సైతం 'చేతి'లో చేయి వేసి కాంగి'రేసు'ను ముందు వరుసలో ఎన్నికల రణరంగంలో నిలిపి రేవంత్ నాయకత్వంలోని మూడు రంగుల జెండాకు మద్దతు తెలిపారు. 2023 డిసెంబరులో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చారు. ప్రజాప్రభుత్వంలో తమకు కావాలిసిన మార్పు వ్యవస్థలో, విధానాల్లో సాధ్యమయి మంచి చేస్తాడనే ప్రజల ఆశలు అడియాసలుగానే ఉంటున్నాయి. ప్రజాప్రభుత్వమని పేర్కొనే బడ్జెట్‌లో 27 నెలల పాలనలో మౌలికమైన మార్పు కనపిస్తలేదు. గత సర్కారు మాదిరిగానే 'బంగారు తెలంగాణ'ను చేస్తామంటూ..కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామంటూ.. 'కొత్త సీసాలో పాత సారా' అన్నట్లుగానే ఆచరణలో ప్రభుత్వ తీరు ఉన్నది. పద్దు రూపలకల్పనలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు ప్రతిబింబించడం లేదు. కనీసం జనబాహుళ్యం భాగస్వామ్యం ఉండేలా పద్దు రూపకల్పన చేయడం లేదు. కేవలం అధికారులతో మాత్రమే కూర్చొని నామమాత్రంగా బడ్జెట్ లెక్కల పెంపు జరిగినట్లు స్పష్టమౌతున్నది. ఆర్థిక మంత్రి పద్దు లెక్కల డొక్కలలోకి వెళ్లడం, అంకెల గారడీ చేయడమే తప్ప మౌలికంగా జనం, నిపుణుల భాగస్వామ్యానికి చోటు కల్పించేలా చొరవ కనీసంగా అయినా కనిపించడం లేదు. **నాటి మాటలు నీటి మూటలే..** నాడు టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి మాటలు, నేడు ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యానాలు పూర్తి భిన్నంగా ఉన్నాయి. 'ఆదాయం పెంచి ప్రజలకుపంచుతాం.. అప్పులు అడ్డగోలుగా చేయబోం' అని బీరాలకు పోయిన కాంగ్రెస్ నాయకుడు నేడు సభా నాయకుడిగా చట్ట సభల సాక్షిగా అప్పుల గురించి చెబుతున్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు గత ప్రభుత్వ పదేండ్ల కాలంలో గల్లంతు అయిన నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం కనీసంగా యువత ముఖ్యంగా నిరుద్యోగ యువతకు సంబంధించిన పద్దులో కేటాయింపులు ఆచరణలో యువ'తెలంగాణం' పరిఢవిల్లేలా అంతగా ఆసక్తి చూపినట్టు క నిపించడం లేదు. గత పాలకుల మాదిరిగానే ఆదాయ అన్వేషణ మార్గాలను మాత్రం అన్వేషిస్తూ.. ఎక్సయిజ్ ద్వారా డబ్బు వస్తుందనే సూత్రీకరణనే కొనసాగిస్తున్నారు. ప్రస్తుత యుద్ధ ప్రభావం నేపథ్యంలో చమురు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, నిరుద్యోగ యువతపై ఏఐ ప్రభావం వంటి నిజమైన చర్చనీయాంశాలను సైతం కనీసంగా పద్దు ప్రతిపాదనల సందర్భంలో ఎక్కడా వెల్లడించలేదు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలుపైన ఏ మాత్రం వివరణ లేదు. మహిళలకు ఫ్రీ బస్ జర్నీ, ఆరోగ్యశ్రీలో లిమిట్ పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో పాటు మరికొన్ని తప్ప మిగతా కీలకమైన హామీలకు పద్దులో కేటాయింపుల్లేవు. మహిళలకు ప్రతీ నెలా రూ. 2,500(మహాలక్ష్మి స్కీం కింద), విద్యార్థినులకు స్కూటీలు, కల్యాణలక్ష్మి కింద తులం బంగారంతో పాటు బోలెడన్ని హామీలు నీటిమూటలేనా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సర్కారు పెద్దలకు వీటన్నింటి కంటే కూడా ఫక్తు రాజకీయంపైనే ఫుల్ ఫోకస్ చేస్తున్నారు. 24 గంటలు లాబీయింగ్.. ఢిల్లీ అధిష్టానానికి కంప్లయింట్స్, మంత్రుల వద్ద పైరవీలు, రాజకీయంపైనే సర్కారులోని కీలక వ్యక్తులు ప్రయారిటీ ఇస్తున్నట్లు ఆరోపణలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. 'మార్పు' అనేది కేవలం అధికారంలోని పార్టీ మాత్రమేననే అభిప్రాయం జనబాహుళ్యం నుంచి వ్యక్తం అవుతున్నది. బడ్జెట్ ప్రతులలోని అక్షరాలు సైతం గత సర్కారు హయంలో మాదిరిగానే అవే పడికట్టు పదాలతో ఉండటం గమనార్హం. నిజంగా క్షేత్రస్థాయిలో ప్రజల స్థితిగతులు, యువత ముఖ్యంగా నిరుద్యోగులకు సంబంధించిన అంశాలు, పన్నెండేండ్ల తెలంగాణలో సాధించుకోలేకపోతున్న అంశాలపైన నిపుణులు, అన్ని రంగాలకు చెందిన ప్రముఖులతో ప్రభుత్వం చర్చలు జరిపి.. వాటన్నింటి సారాన్ని వడపోసి పద్దులో కేటాయింపులు చేసినప్పుడు ప్రజలకు సంబంధించిన పనులకు అడుగులు పడతాయి. అప్పుడు మాత్రమే ప్రజా ప్రభుత్వం అని ప్రస్తుత సర్కారు చెప్పుకునేందుకు ఆస్కారం ఉంటుంది. ఆ దిశగా ఇప్పటికైనా ప్రస్తుత రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఆలోచన చేయాలని ఆశిద్దాం..కోరుదాం.. డిమాండ్ చేద్దాం..


# చిటికెలో టేస్టీ శాండ్‌విచ్ బిజీ ఉదయాలకు బెస్ట్ ఆప్షన్



**డెస్క్,** ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌కు సమయం లేకపోవడం నేటి జీవనశైలిలో సాధారణ సమస్యగా మారింది. అయితే అల్పాహారం రోజంతా శక్తివంతంగా ఉండటానికి కీలకమని నిపుణులు చెబుతున్నారు. సరైన బ్రేక్‌ఫాస్ట్ తీసుకోకపోతే అలసట, ఏకాగ్రత లోపం వంటి సమస్యలు తలెత్తే అవకాశముంది. అందుకే తక్కువ సమయంలో తయారయ్యే ఆరోగ్యకరమైన ఆహారాలను ఎంపిక చేసుకోవడం అవసరం. ఈ సందర్భంలో శాండ్‌విచ్ ఒక ఉత్తమ ఎంపికగా నిలుస్తుంది. ఇది తక్కువ సమయంలో సిద్ధమవుతుంది, అలాగే రుచికరంగా ఉండటంతో పాటు కడుపునింపే ఆహారంగా పనిచేస్తుంది. ముఖ్యంగా ఇందులో వివిధ రకాల కూరగాయలను చేర్చుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి. బరువు నియంత్రణలో కూడా ఇది సహాయపడుతుంది. ఇంట్లో దొరికే సాధారణ పదార్థాలతోనే శాండ్‌విచ్ తయారు చేయవచ్చు. దోసకాయ, టమాటా, ఉల్లిపాయ వంటి కూరగాయలను ఉపయోగించి రుచికరమైన శాండ్‌విచ్ సిద్ధం చేసుకోవచ్చు. కావాలంటే కొద్దిగా వెన్న లేదా పచ్చి చట్నీ వేసుకుని రుచిని మరింత పెంచుకోవచ్చు. ఉదయం హడావిడిలో కూడా కేవలం కొన్ని నిమిషాల్లో ఈ శాండ్‌విచ్‌ను తయారు చేసుకుని తీసుకెళ్లవచ్చు. ప్రయాణాల్లో కూడా ఇది సులభంగా తీసుకెళ్లే ఆహారం. అందువల్ల ప్రతిరోజూ అల్పాహారంగా శాండ్‌విచ్‌ను ఎంపిక చేసుకుంటే ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించవచ్చు.

# 'పెద్ది' రిలీజ్ మళ్లీ వాయిదా?



**హైదరాబాద్,** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది'పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా 'గేమ్ ఛేంజర్' తర్వాత వస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై మెగా అభిమానులు ఆశలు పెట్టుకున్నారు. గ్రామీణ క్రీడల నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రానికి బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్, పాటలు సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. ఇందులో రామ్ చరణ్ మాస్ లుక్‌లో కనిపించనున్నట్లు ఉండటంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. మొదట ఈ సినిమాను మార్చి 27న, రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయాలని నిర్ణయించారు. కానీ అనివార్య కారణాలతో విడుదలను ఏప్రిల్ 30కి వాయిదా వేశారు. తాజాగా ఈ సినిమా మరోసారి వాయిదా పడే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో నిర్మాత ఎస్‌కేఎన్ ఈ సినిమా విడుదల తేదీని జూన్ 26గా ప్లాన్ చేస్తున్నట్లు సంకేతాలు ఇచ్చారు. దీంతో 'పెద్ది' మరోసారి వాయిదా పడుతుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సినిమా షూటింగ్ ఇంకా పూర్తికాకపోవడం ఈ ఆలస్యానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. ముఖ్యంగా ఒక ప్రత్యేక గీతంతో పాటు మరో పాట చిత్రీకరణ ఇంకా మిగిలి ఉన్నట్లు సమాచారం. అలాగే ఇటీవల రామ్ చరణ్ కంటికి గాయం కావడం కూడా షూటింగ్ ఆలస్యానికి కారణమైంది. ఈ నేపథ్యంలో పోస్ట్ ప్రొడక్షన్ పనులు, ప్రచార కార్యక్రమాలు పూర్తి చేయడానికి మరింత సమయం అవసరమవుతుందని తెలుస్తోంది. 'పెద్ది' విడుదల తేదీ మారితే ఇతర సినిమాలపై కూడా ప్రభావం పడే అవకాశముంది. అఖిల్ అక్కినేని నటిస్తున్న 'లెనిన్' సినిమా జూన్ 26న విడుదలకు సిద్ధంగా ఉంది. అదే సమయంలో 'పెద్ది' వస్తే ఆ సినిమా తేదీ మారే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అలాగే నిఖిల్ సిద్ధార్థ్ నటిస్తున్న 'స్వయంభు', తరుణ్ భాస్కర్ తెరకెక్కిస్తున్న 'గాయపడ్డ సింహం' చిత్రాల విడుదలలపై కూడా ప్రభావం ఉండొచ్చని భావిస్తున్నారు. మరోసారి వాయిదా వార్తలు అభిమానులను నిరాశకు గురిచేస్తున్నప్పటికీ, మంచి నాణ్యత కోసం సమయం తీసుకోవడం మంచిదేనని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా 'పెద్ది' కొత్త విడుదల తేదీపై ఆసక్తి నెలకొంది.

# వేగంగా 'వారణాసి' షూటింగ్....





**హైదరాబాద్,** సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. పాన్ వరల్డ్ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాపై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. చిత్రీకరణ ప్రారంభమైనప్పటి నుంచి ఎలాంటి విరామం లేకుండా రాజమౌళి బృందం పనులను ముందుకు తీసుకెళ్తోంది. ముందుగా నిర్ణయించిన సమయానికే సినిమాను విడుదల చేయాలన్న లక్ష్యంతో పక్కా ప్రణాళికతో షూటింగ్ నిర్వహిస్తున్నారు. పరిశ్రమ వర్గాల సమాచారం ప్రకారం, మహేష్ బాబు తన పాత్రకు సంబంధించిన షూటింగ్‌ను ఈ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ నాటికి పూర్తి చేసే అవకాశముంది. సాధారణంగా రాజమౌళి సినిమాలు పూర్తవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది. కానీ ఈ చిత్రానికి మాత్రం ఆయన భిన్నమైన వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఒకవైపు మహేష్ బాబుపై కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తుండగా, మరోవైపు ఇతర పాత్రల చిత్రీకరణను సమాంతరంగా పూర్తి చేస్తున్నారు. రాజమౌళి ముఖ్య సన్నివేశాలపై దృష్టి పెట్టగా, యూనిట్ మిగతా భాగాలను సమన్వయంతో పూర్తి చేస్తోంది. హీరో భాగం పూర్తయిన వెంటనే సినిమా ప్రధాన చిత్రీకరణ దాదాపు ముగిసినట్లే అవుతుందని తెలుస్తోంది. ఆ తర్వాత సాంకేతిక పనులపై పూర్తి స్థాయిలో దృష్టి సారించనున్నారు. ఈ క్రమంలో సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి నేపథ్య సంగీతంపై పని ప్రారంభించనున్నట్లు సమాచారం. రాజమౌళి ప్రతి చిత్రంలో విజువల్ ఎఫెక్ట్స్‌కు, సాంకేతిక నాణ్యతకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. 'వారణాసి'లో కూడా అదే విధంగా అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలతో సినిమా రూపొందుతోంది. షూటింగ్ కొనసాగుతూనే పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా సమాంతరంగా పూర్తి చేసేలా బృందం ప్రణాళిక రూపొందించింది. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయాలని నిర్మాతలు లక్ష్యంగా పెట్టుకున్నారు. సుమారు 120 దేశాల్లో ఒకేసారి విడుదల చేయాలని భావిస్తున్నారు. ఇందుకోసం అంతర్జాతీయ పంపిణీ సంస్థలతో ముందస్తు చర్చలు జరుగుతున్నాయి. రాజమౌళికి ఉన్న అంతర్జాతీయ గుర్తింపు ఈ ప్రక్రియను సులభతరం చేస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తంగా మహేష్ బాబు - రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ చిత్రం ఇప్పటికే ప్రపంచ స్థాయిలో విశేష ఆసక్తిని రేకెత్తిస్తోంది. అభిమానులు ఈ సినిమాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఐపీఎల్‌లో విషాదం...






**ముంబై,** ఐపీఎల్ 2026 సందడి మధ్య విషాద ఘటన చోటుచేసుకుంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి కోసం బ్రాడ్‌కాస్ట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న బ్రిటన్ పౌరుడు ఇయాన్ విలియమ్స్ లాంగ్‌ఫోర్డ్ ముంబైలోని హోటల్ గదిలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది మార్చి 24 నుంచి ముంబైలోని ఓ ప్రముఖ హోటల్‌లో ఉంటున్న ఇయాన్, మార్చి 29న వాంఖడే స్టేడియంలో జరిగిన ముంబై ఇండియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ మ్యాచ్ అనంతరం తన గదికి వెళ్లారు. అయితే మరుసటి రోజు ఉదయం హోటల్ సిబ్బంది పలుమార్లు సంప్రదించినప్పటికీ స్పందన రాకపోవడంతో అనుమానం వచ్చింది. దీంతో సిబ్బంది మాస్టర్ కీతో గది తలుపులు తెరిచి చూడగా, ఆయన అపస్మారక స్థితిలో నేలపై పడి ఉన్నారు. వెంటనే హోటల్ వైద్యుడిని పిలవగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై మెరైన్ డ్రైవ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మరణానికి గల కారణాలపై విచారణ కొనసాగుతోంది. హోటల్ గదిలోని ఆధారాలు, సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తున్న పోలీసులు, ఇది సహజ మరణమా లేక ఇతర కారణాల వల్ల జరిగిందా అనే కోణంలో విచారణ చేస్తున్నారు. విదేశీ పౌరుడు కావడంతో ఈ విషయాన్ని బ్రిటన్ రాయబార కార్యాలయానికి కూడా తెలియజేశారు. ఇయాన్ చివరిసారిగా పనిచేసిన మ్యాచ్‌లో కోల్‌కతా జట్టు భారీ స్కోరు నమోదు చేయగా, ముంబై ఇండియన్స్ ఆ లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించింది. స్టేడియంలో అభిమానులు సంబరాల్లో మునిగిపోయిన సమయంలో, తెర వెనుక పనిచేసే సాంకేతిక నిపుణుడు ఇలా మృతి చెందడం క్రికెట్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది.

# రాజకీయ పోస్టులకు కోటి ఫైన్...




**లాహోర్,** పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆటగాళ్లపై కఠిన నియమాలు అమలు చేయడానికి సిద్ధమైంది. ఇకపై సోషల్ మీడియాలో రాజకీయపరమైన పోస్టులు పెడితే కనీసం కోటి రూపాయల జరిమానా విధిస్తామని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణం పాకిస్థాన్ ఫాస్ట్ బౌలర్ నసీం షా చేసిన వివాదాస్పద పోస్టే. పంజాబ్ ముఖ్యమంత్రి మరియం నవాజ్‌పై సోషల్ మీడియాలో వ్యంగ్య వ్యాఖ్యలు చేసినందుకు అతడిపై సుమారు రూ. 2 కోట్ల జరిమానా విధించింది బోర్డు. పాకిస్థాన్ సూపర్ లీగ్ ప్రారంభ మ్యాచ్ సందర్భంగా మరియం నవాజ్ ప్రత్యేక అతిథిగా హాజరైన నేపథ్యంలో, ఆమెకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంపై నసీం షా చేసిన పోస్ట్ తీవ్ర వివాదానికి దారితీసింది. తరువాత ఆ పోస్టును తొలగించి, తన అకౌంట్ హ్యాక్ అయిందని చెప్పినప్పటికీ బోర్డు ఆ వాదనను తిరస్కరించింది. ఈ ఘటనపై విచారణ జరిపిన పీసీబీ క్రమశిక్షణ కమిటీ, సెంట్రల్ కాంట్రాక్ట్ నిబంధనలు మరియు సోషల్ మీడియా మార్గదర్శకాలను అతడు ఉల్లంఘించినట్లు తేల్చింది. దీంతో భారీ జరిమానా విధించింది. నసీం షా బేషరతుగా క్షమాపణ చెప్పినట్లు కూడా వెల్లడించింది. ఈ పరిణామాల నేపథ్యంలో అన్ని కాంట్రాక్ట్ ఆటగాళ్లకు బోర్డు కఠిన హెచ్చరికలు జారీ చేసింది. ఇకపై రాజకీయాలకు సంబంధించిన ఏ పోస్టు అయినా ముందస్తు అనుమతి లేకుండా పెట్టకూడదని ఆదేశించింది. నిబంధనలు ఉల్లంఘిస్తే కనీసం కోటి రూపాయల ఫైన్‌తో పాటు మరింత కఠిన చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేసింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, Mahabubabad,, TELANGANA-506101.
Published at Jammikunta, **KARIMNAGAR-TELANGANA**. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com